Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 275 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 16 - 6 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# సింగపూర్ ప్రధానితో సీఎం చంద్రబాబు భేటీ

## - అర్బన్ గవర్నెన్స్‌లో సింగపూర్ సహకారం కోరిన సీఎం - సెమీకండక్టర్లు, క్వాంటం, యూనివర్సిటీ పరిశోధనల తోడ్పాటుకు విజ్ఞప్తి - ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని కోరిన ముఖ్యమంత్రి - అమరావతి రాజధాని నిర్మాణాల గురించి అడిగి తెలుసుకున్న సింగపూర్ ప్రధాని - ఏపీ-సింగపూర్ మధ్య ఎయిర్ కనెక్టివిటీపై విదేశీ వ్యవహారాల మంత్రితో సీఎం చర్చ - సింగపూర్ పర్యటనలో ఆ దేశ ప్రధాని, విదేశీ వ్యవహారాల మంత్రులతో వేర్వేరుగా సీఎం భేటీ

**సింగపూర్ :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యంతో పండించిన ఉద్యాన ఉత్పత్తులు, ఆక్వా ఉత్పత్తులను దిగుమతి చేసుకునే అంశాలను పరిశీలించాలని సింగపూర్ ప్రధాన మంత్రి లారెన్స్ వాంగ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. రెండు రోజుల సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం సోమవారం ఆ దేశ ప్రధాన మంత్రితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. సింగపూర్ ప్రధాని అధికారిక నివాసంలో 30 నిముషాల సేపు ఇరువురు నేతలూ వివిధ అంశాలపై చర్చలు జరిపారు. టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సహా యూనివర్సిటీల్లో పరిశోధనలకు సంబంధించి సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. సెమీ కండక్టర్ల తయారీ ఎకోసిస్టమ్, కెపాసిటి బిల్డింగ్‌లో తోడ్పాటు అందించాలని సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌కు విజ్ఞప్తి చేశారు. అమరావతి సహా రాష్ట్రంలోని వివిధ నగర, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ గవర్నెన్స్‌లోనూ సహకారం కోరుతున్నట్టు సీఎం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం ద్వారా పంటలు పండిస్తున్నట్టు సింగపూర్ ప్రధానికి సీఎం వివరించారు. ఏపీలోని ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కోరారు. ప్రకృతి సేద్యం ద్వారా సాగైన ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఆయనకు తెలిపారు. పోర్టులు-ఎయిర్ పోర్టుల అభివృద్ధితో పాటు వివిధ అవకాశాలను అందిపుచ్చుకునేలా ఏపీ-సింగపూర్‌లు కలిసి పనిచేయాలని కోరారు. ఇరువురు నేతల మధ్య జరిగిన చర్చల్లో భాగంగా అమరావతి రాజధాని నిర్మాణాల గురించి సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రాజధానిలో విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్న నిర్మాణాల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణాల గురించి వివరించిన సీఎం చంద్రబాబు...అమరావతి అత్యంత నివాసయోగ్యమైన నగరాల సరసన చేరనుందని తెలిపారు. ఏపీలో ప్రజారోగ్యానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పాపులేషన్ మేనేజ్‌మెంట్ గురించి ముఖ్యమంత్రి వివరించారు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసే దిశగా ఏపీ ముందుకు వెళుతుందని సింగపూర్ ప్రధానికి తెలిపారు. అనంతరం ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదల అంశంపై ఇరువురు నేతలు కొద్ది సేపు చర్చించుకున్నారు. అందుబాటులో గృహ నిర్మాణం, శిశువులు, చిన్నారుల సంరక్షణ లాంటి చర్యలపై నేతల మధ్య చర్చ చోటు చేసు





కుంది. సేవల రంగం తరహాలోనే తయారీ, సప్లై చైన్ రంగాలు కూడా భారత్‌లో విస్తృతం అవుతాయని ఇరువురు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఏపీలో భూ లభ్యత- మానవ వనరులు**

సింగపూర్ ప్రధానితో భేటీ అనంతరం సీఎం చంద్రబాబు ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఏపీ-సింగపూర్ మధ్య విమాన సర్వీసులు, వివిధ విమానాశ్రయాలకు ఎయిర్ కనెక్టివిటీపై చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణాలకు సంబంధించిన అంశాలను సింగపూర్ విదేశీ వ్యవహారాల మంత్రికి సీఎం వివరించారు. తయారీ రంగంతో పాటు సేవల రంగంలోనూ ఏపీ అగ్రగామి రాష్ట్రంగా అవతరిస్తోందని తెలియ చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు భూమి లభ్యతతో పాటు సేవల రంగంలో నిపుణులైన మానవ వనరులు ఏపీలో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్ తయారీలో ఏపీ కీలకంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. ఏపీకి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు, సరకు రవాణాకు పోర్టులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. విశాఖలో డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌తో పాటు ఇంటర్నెట్ సహా డేటా సేవల కోసం సబ్ సీ కేబుల్‌ను ఏపీ నుంచి ప్రపంచానికి కనెక్ట్ చేస్తున్నారని తెలిపారు. అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని..ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రపంచ దిగ్గజ స్టీల్ తయారీ సంస్థ ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని సింగపూర్ విదేశీ వ్యవహారాల మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఏపీ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సోమవారాన్ని పురస్కరించుకుని మహాశివుడికి లోకేశ్ దంపతుల రుద్రాభిషేకం




**హైదరాబాద్/అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి సోమవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశిష్ట సోమవారాన్ని పురస్కరించుకుని మహాశివుడికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రగతి, ప్రజాసంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రుత్వికుల వేద మంత్రోచ్చారణల నడుమ లోకేశ్, బ్రాహ్మణి దంపతులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పూజల్లో పాల్గొన్నారు. శివారాధనతో పాటు ఆ పరమేశ్వరుడి అనుగ్రహం కోసం లోకేశ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా సంక్షేమం సహా రాష్ట్ర సుభిక్షం కోసం మహా శివుడిని ప్రార్థించారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం ప్రత్యేక హారతులు, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు.

# తెలంగాణ విభజనకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదు : పవన్ కల్యాణ్

**న్యూఢిల్లీ :** జనసేన ప్రస్థానం-జాతీయ సమగ్రత కోసం ప్రత్యేక సమావేశం ఢిల్లీ వేదికగా ప్రారంభమైంది. వందేమాతర గీతాలాపన అనంతరం జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభోపన్యాసం చేశారు. జాతీయ సమైక్యతపై జనసేనాని దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీని ప్రారంభించి 12 ఏళ్లు పూర్తైందని తెలిపారు. ఈ 12 ఏళ్లలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశామని గుర్తు చేసుకున్నారు. అధికారంలోకి రావాలన్న ఆశతో పార్టీ పెట్టలేదని.. దేశ సమగ్రతను కాపాడటమే జనసేన లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ బాగుపడాలంటే.. దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తమ మనుగడ కోసం కొన్ని పార్టీలు దేశ సమగ్రతను ప్రమాదంలో పడేస్తున్నాయని తెలిపారు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పాటును తాను వ్యతిరేకించలేదని పవన్ వెల్లడించారు. ఏపీని కాంగ్రెస్ విభజించిన తీరుపైనే ఆవేదన వెలిబుచ్చామని వివరించారు. తెలంగాణ విభజనకు ఏనాడూ జనసేన అడ్డు చెప్ప లేదన్నారు. కాంగ్రెస్ విభజించిన తీరు.. అసంతృప్తి, అశాంతిని సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికీ ఆస్తుల పంపిణీ, తదితర సమస్యలు అలానే ఉన్నాయన్నారు. ఢిల్లీ మెడలు వంచుతామని చాలా మంది మాట్లాడుతున్నారని.. కానీ ఢిల్లీకి రాగానే ఎవరి నోర్లు పెగలవని దుయ్యబట్టారు. దేశ రక్షణకు, భద్రతకు ప్రధాన కేంద్రం ఢిల్లీ అని తెలిపారు. స్వాతంత్ర్య యోధుల త్యాగాలకు ఈ గడ్డ నిలయమన్నారు. రాజ్యాంగం పుట్టిన చోటు కాబట్టే ఇక్కడ సమావేశం ఏర్పాటు చేసినట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలుగు రాష్ట్రాల కీలక నాయకులు హాజరయ్యారు.

# మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వైసీపీ: మంత్రి ఫరూక్

**అమరావతి, (రాజధాని వార్తలు):** గొడ్డలి పార్టీ హయాంలో మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బిడ్డలు డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఉద్యోగాలు సాధిస్తే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు కడుపు మంటగా ఉందన్నారు. కుంభకర్ణుడిలా 9 నెలలు నిద్రపోయి ఇప్పుడు లేచి డీఎస్సీపై వైసీపీ అధినేత విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం రాజధాని అమరావతిలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూక్ విలేకర్లతో మాట్లాడుతూ.. కడపలో హజ్ భవన్ నిర్మిస్తే దాన్ని పూర్తి చేయకుండా ఐదేళ్లు నిర్లక్ష్యంగా



వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హజ్ యాత్రికులకు రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తూ మైనార్టీ బిడ్డల చదువుకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు వైఎస్ జగన్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తలేనని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కర్నూలుకు త్వరలోనే హైకోర్టు బెంచ్ తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వంలో 85 శాతం హామీలకు వైఎస్ జగన్ ఎగనామం పెట్టారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 90 శాతం హామీలను అమలు చేసిందన్నారు. ఆస్తుల కోసం తల్లి, చెల్లిని వేధిస్తున్నారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. త్వరలో తల్లి, చెల్లిని జగన్ చంపేసినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు.

## జెన్ జీ కౌంటర్




# అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం.. స్వాగతించిన ప్రధాని మోదీ



**ఇంటర్నెట్ డెస్క్ :** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందంతో పశ్చిమా సియాలో శాంతి, స్థిరత్వం నెలకొనడమే కాకుండా సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రాకపోకలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా ద్వారా ప్రధాని మోదీ స్పందించారు. 'గత కొద్ది నెలలుగా పశ్చిమాసియాలో కొనసాగిన ఘర్షణల వల్ల అనేక దేశాల్లో ప్రాణనష్టం సంభవించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించి, శాశ్వత పరిష్కారానికి దోహదపడుతుంది. సుస్థిరమైన తుది ఒప్పందం కుదిరేలా.. మిగిలిన అంశాలపై కూడా సానుకూల చర్చలు కొనసాగుతాయని ఆశిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేలా శాంతి ఒప్పందం ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు యుద్ధ చర్యలను నిలిపి వేసి, ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మార్గాన్ని తిరిగి తెరవడానికి అంగీకరించాయి. దీనివల్ల అంతర్జాతీయ చమురు మార్కెట్లలో ధరలు తగ్గుముఖం పట్టాయి.

# ఫోన్ ద్వారా డబ్బులు చెల్లిస్తానంటూ మోసం.. రూ.99 వేల హాంఫట్

**ఎన్టీఆర్ జిల్లా, (రాజధాని వార్తలు):** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో కొత్త తరహా మోసం వెలుగులోకి వచ్చింది. ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లిస్తానంటూ ఓ వ్యక్తి నుంచి ఫోన్ తీసుకున్న మాయగాడు క్షణాల్లో అక్కడి నుంచి పారిపోయాడు. ఆపై ఫోన్ ద్వారా దాదాపు రూ. 99 వేల నగదును కాజేశాడు. పట్టణంలోని పాత బస్టాండ్‌లోని ఓ ఎలక్ట్రికల్ షాపునకు ఓ వ్యక్తి వచ్చాడు. అక్కడే కొన్ని సామాన్లు కొనుగోలు చేసిన సదరు వ్యక్తి ఆన్‌లైన్ ద్వారా బిల్ చెల్లిస్తానని చెప్పాడు. అయితే తన ఫోన్ స్విచ్‌ఆఫ్ అయ్యిందంటూ షాపు యజమానిని ఫోన్ అడిగాడు. ఇంతలో ఆ యజమానికి ఓ నంబర్ ఇచ్చి దానికి ఒక్క రూపాయి పంపమని కోరాడు. అతను చెప్పిన నంబర్‌కు ఫోన్ పే ద్వారా ఒక్క రూపాయి పంపించాడా యజమాని. అయితే.. ఫోన్‌పే ఎలా ఉపయోగిస్తున్నాడో ఆ వ్యక్తి గమనించి.. పిన్ నంబర్ నోట్ చేసుకున్నాడు. ఆపై అవతలి వ్యక్తికి కాల్ చేసి రూపాయి వచ్చిందో, లేదో తెలుసుకుంటానని చెప్పి యజమాని నుంచి ఫోన్ తీసుకున్నాడా కేటుగాడు. వెంటనే



అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో షాపు యజమాని షాక్‌కు గురయ్యాడు. కేటుగాడు.. షాప్ యజమాని ఫోన్‌పే ఖాతా ద్వారా సుమారు రూ. 99,000 వరకు లావాదేవీలు జరిపాడు. ఈ ఘటనపై బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం సహా తన బ్యాంక్ ఖాతాలను నిలిపి వేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల నుంచి ఎక్సైజ్ రంగాన్ని గాడిలో పెట్టాం

## - పారదర్శకత, నాణ్యత, వినియోగదారుల స్వేచ్ఛ, ప్రభుత్వ ఆదాయ వృద్ధి లక్ష్యంగా సమూల సంస్కరణలు - రెండేళ్లలో ఎక్సైజ్ రంగంలో చారిత్రాత్మక మార్పులు సాధించాం : రాష్ట్ర ఎక్సైజ్, గనులు & భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ఎక్సైజ్ రంగాన్ని గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు, విధానపరమైన వైఫల్యాలు, పారదర్శకత లేమి తీవ్రంగా దెబ్బతీశాయని రాష్ట్ర ఎక్సైజ్, గనులు & భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రజల అభిరుచులు, మార్కెట్ అవసరాలు, ప్రభుత్వ ఆదాయ ప్రయోజనాలను పూర్తిగా విస్మరించి అమలు చేసిన విధానాల వల్ల రాష్ట్ర ఎక్సైజ్ వ్యవస్థ విశ్వసనీయత కోల్పోయిందని ఆయన అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్సైజ్ రంగ పునరుద్ధరణను అత్యంత ప్రాధాన్యత అంశంగా గుర్తించి, సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఏర్పడిన అవ్యవస్థను సరిదిద్దడంతో పాటు, పారదర్శకత, సాంకేతికత, వినియోగదారుల స్వేచ్ఛ, నాణ్యత నియంత్రణ, ఆదాయ వృద్ధి అనే ఐదు అంశాలపై ఆధారపడి కొత్త ఎక్సైజ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

**ప్రజల ఆరోగ్యం - ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం...**

ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పారదర్శక పాలన, అక్రమాల నిర్మూలన, ప్రభుత్వ ఆదాయ వృద్ధి అనే నాలుగు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఎక్సైజ్ వ్యవస్థను దేశంలోనే ఆదర్శవంతమైన వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో జరిగిన విధానపరమైన లోపాలను సరిదిద్దుతూ, ప్రజల ప్రయోజనాలను కేంద్ర బిందువుగా ఉంచుకుని సంస్కరణల ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వ విధానాలు - ప్రజా ప్రయోజనాలకు విరుద్ధం...**

గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో మద్యం విక్రయ వ్యవస్థను పూర్తిగా కేంద్రీకరించి, మార్కెట్ డిమాండ్‌ను పక్కనబెట్టి కొద్ది బ్రాండ్లకు మాత్రమే ప్రాధాన్యత కల్పించారని మంత్రి విమర్శించారు. దేశవ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడయ్యే ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లను రాష్ట్రంలో అందుబాటులో లేకుండా చేయడం ద్వారా వినియోగదారుల ఎంపిక హక్కును కాలరాసారని అన్నారు. ప్రజలకు కావలసిన బ్రాండ్లు దొరకని పరిస్థితి నెలకొనడంతో అక్రమ సరఫరా వ్యవస్థలు పెరిగాయని, వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వ విధానాలు ప్రజల అవసరాల కోసం కాకుండా కొందరి ప్రయోజనాల కోసం పనిచేశాయనే అభిప్రాయం అప్పట్లో విస్తృతంగా వ్యక్తమైందన్నారు.

**ఆన్‌లైన్ వ్యవస్థను నిర్వీర్యం చేసి అవకతవకలకు అవకాశం...**

మద్యం సరఫరా, పంపిణీలో పారదర్శకతను తీసుకువచ్చే ఆన్‌లైన్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, మాన్యువల్ విధానాలకు ప్రాధాన్యం ఇచ్చారని మంత్రి తెలిపారు. షాపులు కోరిన బ్రాండ్లకు బదులుగా అధికార యంత్రాంగం నిర్ణయించిన బ్రాండ్లను బలవంతంగా సరఫరా చేయడం వల్ల మార్కెట్ సహజ వ్యవస్థ దెబ్బతిందన్నారు. ఈ విధానం కారణంగా డిమాండ్ ఉన్న బ్రాండ్లు కొరతకు గురవగా, వినియోగదారులకు ఇష్టంలేని ఉత్పత్తులు మార్కెట్‌లోకి ప్రవేశపెట్టబడ్డాయని చెప్పారు. ఇది ప్రభుత్వ ఆదాయానికి కూడా ప్రతికూల ప్రభావం చూపిందన్నారు.

**నగదు లావాదేవీలతో పారదర్శకతకు భంగం...**

గత ప్రభుత్వ కాలంలో డిజిటల్ చెల్లింపులను నిరుత్సాహపరిచి, నగదు లావాదేవీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పారదర్శకత పూర్తిగా దెబ్బతిందని మంత్రి తెలిపారు. దాదాపు రూ.99,413 కోట్ల రిటైల్ మద్యం విక్రయాల్లో కేవలం రూ.615 కోట్ల మేర మాత్రమే డిజిటల్ లావాదేవీలు జరగడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనమన్నారు.

డిజిటల్ వ్యవస్థలను పక్కనబెట్టడం వల్ల ఆదాయ లీకేజీలు, అక్రమ ఆర్థిక ప్రవాహాలు, లెక్కల్లో అస్పష్టత వంటి అనేక సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు.

**నూతన ఎక్సైజ్ విధానం - సంస్కరణల యుగారంభం...**

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎక్సైజ్ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. పారదర్శకత, పోటీ, వినియోగదారుల స్వేచ్ఛ, ప్రభుత్వ ఆదాయ వృద్ధి లక్ష్యాల ఆధారంగా నూతన ఎక్సైజ్ విధానాన్ని రూపొందించామని చెప్పారు. ప్రైవేట్ రిటైల్ వ్యవస్థను పునరుద్ధరించి, పూర్తిగా పారదర్శకమైన దరఖాస్తు మరియు లాటరీ విధానాల ద్వారా షాపుల కేటాయింపులు చేపట్టామని తెలిపారు. గతంలో ఉన్న అనధికార చెల్లింపులు, మధ్యవర్తిత్వ వ్యవస్థలకు పూర్తిగా ముగింపు పలికామని స్పష్టం చేశారు.

**రికార్డు స్థాయిలో స్పందించిన దరఖాస్తుదారులు...**

నూతన మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియకు రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందన లభించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రతి దుకాణానికి అనేక రెట్లు పోటీ నెలకొందన్నారు. ప్రభుత్వంపై, విధానంపై ప్రజలకు, వ్యాపార వర్గాలకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

**వినియోగదారుడే కేంద్ర బిందువు...**

నూతన ఎక్సైజ్ విధానంలో వినియోగదారుల అభిరుచులు, మార్కెట్ డిమాండ్‌కు అత్యంత ప్రాధాన్యత కల్పించామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అందుబాటులో లేకుండా పోయిన అనేక జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లను తిరిగి రాష్ట్ర మార్కెట్‌లోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాల్లో లభ్యమవుతున్న ప్రముఖ ×వీఖీ బ్రాండ్లతో పాటు పలు ప్రీమియం, సూపర్ ప్రీమియం ఉత్పత్తులు కూడా ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బీర్ విభాగంలోనే 46కు పైగా బ్రాండ్లు వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయని, గతంలో రాష్ట్ర మార్కెట్‌లో లేని అనేక అంతర్జాతీయ బ్రాండ్లు కూడా ప్రవేశించాయని చెప్పారు. వినియోగదారులకు విస్తృత ఎంపిక అవకాశాలు కల్పించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను తమ అభిరుచికి అనుగుణంగా ఎంచుకునే స్వేచ్ఛను ప్రభుత్వం పునరుద్ధరించిందని మంత్రి పేర్కొన్నారు.

**నాణ్యతపై రాజీ పడని ప్రభుత్వం...**

మద్యం నాణ్యత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినమైన ప్రమాణాలను అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విక్రయించే ప్రతి మద్యం ఉత్పత్తిని శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగా సమగ్రంగా పరీక్షించిన అనంతరమే మార్కెట్‌లోకి అనుమతిస్తున్నామని తెలిపారు.

ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ దశ నుంచి తుది ఉత్పత్తి వరకు ప్రతి దశలో నాణ్యత తనిఖీలు నిర్వహిస్తూ, ఉత్పత్తి ప్రక్రియలో వివిధ దశల్లో నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నామని వివరించారు. ప్రతి బ్రాండ్‌పై 13కు పైగా కీలక నాణ్యత ప్రమాణాల ఆధారంగా పరిశీలనలు చేపడుతూ, అత్యాధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వ హిస్తున్నామని చెప్పారు. అవసరమైతే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రయోగశాలల సహకారాన్ని కూడా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని మంత్రి స్పష్టం చేశారు.

**కల్తీ మద్యం నిర్మూలనకు ప్రత్యేక చర్యలు...**

కల్తీ మద్యం, నకిలీ బ్రాండ్లు, అక్రమ రవాణా, పన్ను ఎగవేత వంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్ర సరిహద్దులు, గిడ్డంగులు, రిటైల్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే కల్తీ మద్యం తయారీ, విక్రయాలపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు.

**డిజిటల్ వ్యవస్థల ద్వారా ఆదాయ వృద్ధి...**

ఎక్సైజ్ శాఖలో సాంకేతికత వినియోగాన్ని విస్తృతంగా పెంచామని మంత్రి తెలిపారు. డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ ట్రాకింగ్, రియల్ టైమ్ మానిటరింగ్, సరఫరా గొలుసు పర్యవేక్షణ వంటి చర్యల ద్వారా ఆదాయ లీకేజీలను అరికట్టగలిగామని చెప్పారు. దీని ఫలితంగా ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు వ్యవస్థపై ప్రజల విశ్వాసం కూడా బలపడిందన్నారు.

**పర్యాటక రంగానికి ప్రోత్సాహం...**

నూతన ఎక్సైజ్ విధానం రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికీ దోహదపడుతోందని మంత్రి పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవల ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పర్యాటక కార్యకలాపాలు, ఆతిథ్య రంగం అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించడంలో ఎక్సైజ్ రంగ సంస్కరణలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ కమిషనర్ చాముకూరి శ్రీధర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు.

# 55 లక్షలకు చేరిన 'యోగాంధ్ర' రిజిస్ట్రేషన్లు

## - ఏర్పాట్ల వారీగా జిల్లాలకు ర్యాంకులు - కార్యక్రమాలను విజయంతంగా నిర్వహించేలా అధికార యంత్రాంగం కృషి

**అమరావతి, (రాజధాని వార్తలు):** యోగాంధ్ర–2026 'కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మధ్యాహ్నం వరకు 55 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ నెల 7 నుంచి ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఆదివారం ఒక్క రోజే 24 లక్షల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. జిల్లాల వారీగా పరిశీలిస్తే అత్యధికంగా కర్నూలు జిల్లాలో 5,34,217, అనంతపురం జిల్లా–4,98,758, నెల్లూరు జిల్లా–4,94,757, కడప జిల్లాల్లో 4,79,510 చొప్పున రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ నెల 21న జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమాల్లో కోటి మందిని భాగస్వాములను చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనకు అనుగుణంగా జిల్లాల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సంఖ్య రానున్న రోజుల్లో భారీగా పెరగనుంది. వైద్య విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో యోగాసనాల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ, ఏర్పాట్లపై సోమవారం వర్చువల్‌గా జరిగిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఇతర అధికారులు వివరించారు.

**జిల్లాల వారీగా ఏర్పాట్ల తీరు మదింపు**

రాష్ట్ర వ్యాప్తంగా 1,27,562 యోగాసన కార్యక్రమాల వేదికలను గ్రామ/ వార్డు స్థాయి నుంచి జిల్లా కేంద్రాల వరకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఇప్పటి వరకు 72,688 వేదికలు సిద్ధమయ్యాయి. ఇప్పటివరకు అత్యధికంగా ఏలూరు జిల్లాలో 9,575, పశ్చిమగోదావరి జిల్లా–4,702, విజయనగరం–4,653, నెల్లూరు జిల్లాలో 4,253 చొప్పున వేదికలను సిద్ధం చేశారు. ఈ వేదికల సంఖ్య ఇంకా భారీఎత్తున పెరగనుంది. యోగా ట్రైనర్ల సంఖ్య 1,62,369 వరకు నమోదైంది. ట్రైనర్లకు తగ్గట్లు రిజిస్ట్రేషన్ల ద్వారా ఆసక్తి కనబరచిన పౌరులకు యోగాసనాలపై శిక్షణ కార్యక్రమాలు జరిగేవిధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో పురోగతిని కనబరిచే జిల్లాలకు ర్యాంకులు కూడా ప్రకటిస్తున్నారు. పౌరుల రిజిస్ట్రేషన్లు, యోగా ట్రైనర్లకు శిక్షణ, మ్యాపింగ్, వేదికల గుర్తింపు, పోటీల నిర్వహణ కేటగిరిల్లో కలిపి జిల్లాల వారీగా పురోగతిని గమనించినప్పుడు గుంటూరు, ఏలూరు జిల్లాల పేర్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయి. పౌరుల రిజిస్ట్రేషన్లలో పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయి. యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించే విషయమై ప్రతిరోజూ ఉన్నత స్థాయిలో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌లు జరుగుతున్నాయి. మరోవైపు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో సోమవారం జరిగిన యోగాసనాల కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చురుగ్గా పాల్గొన్నారు.

**వేదిక మార్పు**

తొలుత నిర్ణయించిన ప్రకారం కృష్ణానది బ్రిడ్జి (వెస్ట్ బైపాస్ రోడ్డు) పైన కాకుండా. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈ నెల 21న రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

మరోవైపు వాతావరణం శాఖ జారీచేసిన హెచ్చరికల ప్రకారం ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వీటిని కూడా పరిగణనలోనికి తీసుకుని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమానికి హాజరుకావాలని పతంజలి రాందేవ్ బాబాను యోగా అండ్ నేచురోపతి ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణరాజు, అధికారులు నేరుగా కలుసుకుని ప్రభుత్వం తరపున ఆహ్వానించారు.

# నేటి నుంచి 'స్టాప్ డయేరియా'

## - రాష్ట్రంలోని 37.53 లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులకు ఉచితంగా 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రల పంపిణీ : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి, (రాజధాని వార్తలు):** వర్షాకాల ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకుని మంగళవారం నుంచి జులై 31వ తేదీ వరకు 'స్టాప్ డయేరియా ' కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్టాప్ డయేరియా' కార్యక్రమం కింద రాష్ట్రంలో ఐదేళ్లలోపు ఉన్న 37,53,850 మంది చిన్నారులకు ఉచితంగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ ట్యాబ్‌లెట్ల పంపిణీని మంగళవారం నుంచి ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇదే సమయంలో అవగాహన కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. చిన్నారులు ఉండే ఇళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు ఎ.ఎన్.ఎం.లు, ఆశాలు వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇస్తారని మంత్రి నేడొక ప్రకటనలో తెలిపారు. డయేరియా లక్షణాలతో వచ్చిన వారికి కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇచ్చేందుకు అన్నిరకాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్రంలోని 37,53,850 మంది చిన్నారులకు కలిపి 95,37,141 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 5,25,53,908 జింక్ మాత్రలు ఇవ్వనున్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి, రాష్ట్ర ప్రభుత్వం 'స్టాప్ డయేరియా' కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధంచేసింది.

**ప్రభుత్వ శాఖల సమన్వయం**

భారతదేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో డయేరియా 5వ స్థానంలో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక పేర్కొంది. తాజా జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే–6 ప్రకారం ఐదేళ్లలోపు ఉన్న చిన్నారుల్లో డయేరియా కేసుల శాతం 7.2% (ఎన్‌ఎఫ్ హెచ్ఎస్–5) నుంచి 4.8%కు తగ్గింది. గ్రామీణ స్థాయిలో అవగాహన, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాల విస్తరణ ఇందుకు దోహదపడింది. జులై 31వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో తల్లి పాల ప్రాధాన్యం, సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షిత తాగునీరు వినియోగం, పరిశుభ్ర ఆహారం అందించడం వంటి అంశాలపై వైద్య, ఆరోగ్య శాఖ అవగాహన కల్పించనుంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, జలజీవన్ మిషన్, మున్సిపల్ శాఖ, విద్యాశాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. శిశు మరణాలను తగ్గించడంలో 'స్టాప్ డయేరియా' కార్యక్రమం బాగా దోహదం చేస్తుందని తెలిపారు.

**డయారేయాకు దూరంగా ఉండాలంటే...**

డయేరియా బారినపడిన వారికి అనేకసార్లు నీళ్ల విరేచనాలు వాంతులు అవుతుంటాయి. ఇందుకు తగ్గట్టు ఓఆర్ఎస్ రూపంలో చిన్నారులకు వెంటనే ద్రావణాన్ని అందించాలి. డయేరియా లక్షణాలు వాంతులతో మొదలవుతాయి. 5 నుంచి 7 రోజుల వరకు విరేచనాలు అయ్యే అవకాశం ఉంది. కాచిన నీటిని చల్లార్చి, వడపోసి తాగాలి. బయట తిళ్లు, ప్రధానంగా అపరిశుభ్రంగా ఉండేచోట ఆహారం తినకూడదు. ఈగలు వాలడంవల్ల డయేరియాతోపాటు, కామెర్లు, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంది.

డయేరియా బారినపడిన వారిలో కొందరికి మూత్ర పిండాల పైనా ప్రభావం పడుతుంది. శరీరం నుంచి నీరు ఎక్కువగా బయటకు పోతున్నప్పుడు... నీరసం కలుగు తుంది. ఓఆర్ఎస్ తీసుకోవడం ద్వారా ఉపశమనం లభిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.

# వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

## - ఒకటో పట్టణ సిఐ శేఖర్ బాబు




**గూడూరు, (రాజధాని వార్తలు):** వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటిస్తూ సరైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శేఖర్ బాబు తెలిపారు. శనివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ టౌన్ సీఐ శేఖర్‌బాబు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు, త్రీ వీలర్ వాహనాలను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ మాట్లాడుతూ పట్టణంలోని వాహనదారులు లైసెన్స్ లేకుండా తిరుగుతూ మద్యం సేవించి వాహనాల నడుపుతూ చిన్న పిల్లలకు బైక్‌లు ఇచ్చి రోడ్ల మీదకు పంపడం సరికాదని, అధిక లోడులతో ఆటోలో ఎక్కించడం వలన ప్రమాదాలకు గురికావడం జరుగుతుందన్నారు. ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ఈ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. సీఐ వెంట వన్ టౌన్ ఎస్ఐ మనోజ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# కేడిఎల్ఓఏ ట్రక్కర్స్ ప్రాజెక్ట్ మేనేజర్ సాంబశివరావును సత్కరించిన ఏడిఎంఓ భాను నాయక్

**విజయవాడ, (రాజధాని వార్తలు):** కేడిఎల్ఓఏ ట్రక్కర్స్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన రక్తదాన శిబిరాలకు గాను ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భముగా ఆదివారం విజయవాడ, కొత్త ప్రభుత్వ ఆసుపత్రి నందు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ భాను నాయక్ చేతుల మీదగా ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ది కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ట్రక్కర్స్ ప్రాజెక్ట్ మేనేజర్ వి.వి సాంబశివ రావు అవార్డును అందుకున్నారు. గతంలో కూడా రెండు సార్లు సాంబశివరావుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. రెండు సార్లు ఏడిఎంఓ, హెల్త్ మినిస్టర్ అవార్డ్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ వారిచే నేషనల్ సేవా స్వర్ణ నంది అవార్డ్ అందుకున్నారు. రక్తదానం ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించి వేలాది మందితో రక్తదానం చేపించడంలో




సాంబశివరావు తన ప్రత్యేకతను చాటుకున్నారని, వరుసగా పలు మార్లు అవార్డు సాధించడం అభినందనీయమని భాను నాయక్ కొనియాడారు.

# నాసిరకం మద్యంతో నలభై వేల మంది మహిళలను వితంతువులుగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే

**- రాష్ట్ర అబ్కారీ, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర - దేశంలో అతిపెద్ద కుంభకోణం రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కామ్ - చవక ధరలకు నాణ్యమైన మద్యం - లీకేజీలను అధిగమించటంతో పది శాతం అధాకం పెంపుదల**



**అమరావతి, (రాజధాని వార్తలు):** నాసిరకం మద్యం ద్వారా దాదాపు నలభై వేల మంది మహిళలను వితంతువులుగా మార్చిన ఘనత గత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర అబ్కారీ, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. కాలేయం, మూత్ర పిండాలు చెదిపోయి వేలాది మంది ఆనారోగ్యం పాలయ్యారని విమర్శించారు. దేశంలోనే అతి పెద్ద స్కామ్‌గా వైసిపి ప్రభుత్వ హాయాంలో జరిగిన ఎపి లిక్కర్ స్కామ్ నిలిచిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం నాటి విధ్వసం నుండి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర సచివాలయం వేదికగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి పలు విషయాలను వెల్లడించారు. దశల వారిగా మధ్యనిషేదం చేస్తామని, ఫైవ్ స్టార్ హోటల్స్‌కే మద్యం పరిమితం చేస్తామని చెప్పిన నాటి ప్రభుత్వం తదుపరి చేతులెత్తెసారన్నారు. మద్యం ధరలను 75 శాతం మేర పెంచి దోపిడి చేసారని, ఫలితంగా ఆ కాలంలో 2012 శాతం మేర నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. ఎన్ డిపిఎల్ వల్ల అదాయం కోల్పోయామని, అబ్కారీ శాఖను తమకు అనుకూలంగా ఉండేలా ముక్కలు చేసారని, ఫలితంగా ఎన్ఫోర్స్‌మెంట్ లేకుండా పోయిందని వివరించారు. నిజానికి 2014-2019 మధ్య కాలంలో అదాయం పరంగా తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ కు మధ్య వ్యత్యాసం రూ.4,186 కోట్లు ఉండేదని, 2019-2024 మధ్య కాలానికి అది 42,762 కోట్లకు చేరిందని, ఇది కేవలం వైసిపి ప్రభుత్వం చేసిన అవినీతి విధానాల కారణంగానే జరిగిందని ఆరోపించారు. తమ అక్రమాల కోసం ఆన్ లైన్‌లో సాగే అన్ని అంశాలను మాన్యువల్‌కు మార్చారన్నారు. వైసిపి ప్రభుత్వం రాకకు ముందు రాష్ట్ర అబ్కారీ టర్నోవర్లో 51.21 శాతం వాటా మల్టీ నేషనల్ కంపెనీలకు ఉండగా, గత పాలకుల కాలంలో అది 5.25 శాతానికి పడిపోయిందన్నారు. ఉద్దేశ్య పూర్వకంగా అధికారం అండతో సాగించిన అక్రమ వ్యాపారానికి ఇది నిదర్శనమన్నారు. రూ.99,413 కోట్ల మేర నగదు రూపంలో మద్యం వ్యాపారం చేసారని, కేవలం 615 కోట్లు మాత్రమే డిజిటల్ చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాటి పరిస్థితులను అధికమిస్తూ ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని రూ.99 కే అందిస్తుందన్నారు. నూతన బార్ పాలసీ తీసుకువచ్చామన్నారు. సరిహద్దు రాష్ట్రాలలో పోల్చి చూసినప్పుడు మనవద్ద గరిష్ట చిల్లర ధర వ్యత్యాసం ఉండటంతో ఏర్పడ్డ రెవిన్యూ నష్టాన్ని అధికమించమన్నారు. నవోదయంతో ఐడి లిక్కర్ ను నియంత్రించామని కొల్లు రవీంద్ర వివరించారు. ప్రమాణాల మేరకు మద్యం ఉండేలా 4 ప్రాంతాలలో ల్యాబ్‌లు ఏర్పాటు చేసి దాదాపు 13 రకాల పరీక్షలు చేస్తున్నామన్నారు. అరవై శాతం మేర మద్యం కొనుగోళ్లు డిజిటల్ పేమేంట్స్ ద్వారా జరుగుతున్నాయని, సురక్షా యాప్ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. పూర్తి స్థాయి డిజిటలైజేషన్ దిశగా ముందడుగు వేస్తున్నామన్నారు. సిట్ చెబుతున్న దానిని అనుసరించి వైసిపి ప్రభుత్వ హాయాంలో రూ.3500 కోట్ల మేర జరిగిన ఎపి లిక్కర్ స్కామ్ దేశంలోనే అతి పెద్ద స్కామ్‌గా నిలిచిపోయిందన్నారు. ఇప్పటికే 17 మందిని అరెస్టు చేసారని, రూ.260 కోట్ల రూపాయల అస్తులను అటాచ్ చేసారని తెలిపారు. 20 కోట్ల నగదును సైతం ఇప్పటికవరకు ఈ కుంభకోణంలో స్వాధీనం చేసుకున్నారని స్పష్టం చేసారు. మొత్తం వ్యవహారాన్ని తమ ప్రవేటు వ్యాపారంగా నడిపారన్నారు. పర్యాటక అవసరాలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకువస్తున్నామని, బీఛ్ లలో ఏర్పాటు చేసే వ్యవస్థలు ఆకోవలోకే వస్తాయన్నారు. తాము ప్రజల ఆరోగ్యానికే ప్రాధ్యాన్యం ఇస్తున్నామని, కేవలం విభిన్న రకాల లీకేజీలను అడ్డుకోవటం వల్లే అదాయం పెరిగిందని రవీంద్ర పేర్కొన్నారు. ఈ సమావేశంలో అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, కమీషనర్ చామకూరి శ్రీధర్, ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పాల్గొన్నారు.

**కమీషనరేట్‌లో ఉన్నత స్థాయి సమావేశం**

తొలుత మంగళగిరి కమీషనరేట్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి రవీంద్ర హాజరయ్యారు. వివిధ జల్లాల నుండి వచ్చిన డిప్యూటీ కమీషనర్లు, సహాయ కమీషనర్లు, జిల్లా అబ్కారీ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేసారు. శాఖపై కొన్ని పత్రికలలో వస్తున్న అవాస్తవ కథనాలకు ఎప్పటికప్పుడు ఖండించాలని, ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో ఆయా జిల్లాల స్థాయిలో తగిన వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 105 బార్‌లకు సంబంధించి రీ నోటిఫికేషన్ ఇవ్వాలని, మద్యం అలవాటును తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. బెల్టు షాపుల నిర్వహణపై కఠిన చర్యలకు వెనుకాడవద్దన్నారు.

# కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ “బీసీల రక్షణ చట్టం” తక్షణమే ప్రకటించాలి

**- యాదవులపై జరిగిన అత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించిన యాదవ నేతలు - నిందితులను తక్షణమే అరెస్టు చేసి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు యాదవుల ధర్నా**





**ఒంగోలు, (రాజధాని వార్తలు):** యాదవులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగినటువంటి యాదవ సామాజిక వర్గం ఐక్య వేదిక నిరసన కార్యక్రమానికి చల్లా హరిబాబు యాదవ్, మిరియం శీను యాదవ్‌లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి అనేకమంది వివిధ సంఘాలకు చెందిన నాయకులు మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గం పైన జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో మాట్లాడినటువంటి వారిలో అధిక శాతం మంది కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ “బీసీ రక్షణ చట్టం” తక్షణమే తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెలు మేకల పెంపకం దారులతో పాటు పశువుల పెంపకందారులకు కూడా ప్రతి గ్రామపంచాయతీలో పశువుల పోరంబోకు భూమిని కేటాయించాలని, ఇప్పటికే కేటాయించినటువంటి భూములు అన్యాక్రాంతమైనటువంటి వాటిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని ఆయా వర్గాల వారికి కేటాయించాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలాగే బీసీ అట్రాసిటీ చట్టం తీసుకొస్తామని ఇప్పుడు అధికా రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫె స్టోలో ప్రకటించినటువంటి విధంగా తప్పనిసరిగా ఈదుముడిలో జరిగినటువంటి సంఘటన నుంచే బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేస్తూ సెక్షన్లను విధించాలని పలువురు అభిప్రాయపడ్డారు. మరికొందది మాట్లాడుతూ ఇతర కులాల వారి యొక్క మనోభావా లను అధికారులు అర్థం చేసుకొని హత్యాయత్నం చేసినటువంటి వారి యొక్క బృందం పైన నూతన చట్టాల ప్రకారంగా హత్యా యత్నం కేసు సెక్షన్లను విధించాలని, దెబ్బలు తిన్నవారి కంప్లైంట్ మేరకు దాడి చేసిన వారి మీద పెట్టిన సెక్షన్లనే దాడి చేసిన వారు ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా గాయపడిన వారి మీద కూడా అవే సెక్షన్లు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురు సభాముఖంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి యాదవ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ చైర్మన్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్, పలు సంఘాల రాష్ట్ర నాయకులు పి ఎల్ పి యాదవ్, కుర్రా శ్రీనివాస్ యాదవ్, వెంగళరావు యాదవ్, బోట్ల రామారావు యాదవ్, కొలుసు మోహన్ యాదవ్,వీరు యాదవ్, నాగార్జున యాదవ్, బంక చిరంజీవి యాదవ్, రాజా ధనవర్మ యాదవ్, సుబ్బారావు యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, బుర్రి బుల్లెట్ శ్రీను యాదవ్, బుర్రి వెంకీ యాదవ్, బోరి గొర్ల అజయ్ యాదవ్, నరసింహ యాదవ్, మూర్తి యాదవ్‌లతోపాటు పలువురు యాదవ సంఘం శ్రేయోభిలాషులు, యాదవ న్యాయవాదులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నాయకులు, ఎంఆర్పిఎస్ ఉద్యమకారులు, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి యాదవ్ మరికొందరు మహిళలు వీరితో పాటు బాధితుల గ్రామానికి చెందినటువంటి సుమారు 300 మంది యాదవ సోదరులు గుంటూరు జిల్లా పెదనందిపాడు నియోజకవర్గం నుంచి వచ్చినటువంటి యాద వులు అనేకమంది, గొర్రెలు మేకల పెంపకం దారులు మరియు వివిధ రాజకీయ పార్టీలకు చెందినటువంటి యాదవులు హాజర య్యారు. సంఘాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగినటు వంటి ఈ సమావేశానికి సుమారు 500 మంది యాదవ్ సోదరులు హాజరయ్యారు.జరిగిన దాడికి నిరసనగా ఆయా గ్రామాలను వచ్చినటువంటి గొర్రెల పెంపకందారులు అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

# లంకా దినకర్, ఇరవై సూత్రాల కార్యక్రమాల (వికసిత్ భారత్ - స్వర్ణ ఆంధ్రప్రదేశ్) చైర్మెన్, ఎయిమ్స్, మంగళగిరి, తేదీ: 15 జూన్ 2026

**- “12 సంవత్సరాల ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఎయిమ్స్ సేవలు ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్”**



**మంగళగిరి, (రాజధాని వార్తలు):** ప్రధాని నరేంద్ర మోడీజీ 12 సంవత్సరాల పాలనలో చేపట్టిన ప్రజోపయోగ అభివృద్ధి కార్యక్రమాలను ఒకసారి గుర్తు చేసుకొనే విధంగా క్షేత్ర స్థాయిలో అభివృద్ధి జరిగిన మరియు జరుగుతున్న ప్రదేశాలకు వెళ్లి అక్కడి ప్రజల అనుభవాలను తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా ఈ రోజు మంగళగిరిలోని ఎయిమ్స్‌ను సంస్థ ఇంచార్జ్ డైరెక్టర్ మరియు డీన్ రీసర్చ్ డా.జాయ్ ఘోషల్, డీన్ అకాడమిక్ దేసు రామ్ మోహన్ మరియు వివిధ విభాగాల అత్యన్నత డాక్టర్లు మరియు ప్రొఫెసర్ల సమన్వయ సహకారంతో లంకా దినకర్ సందర్శించి ఆధునిక వైద్య పరికరాల ద్వారా ఎయిమ్స్ అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించి వైద్య సేవల కోసం వచ్చిన వారితో మమేకం అయ్యి వైద్య పరీక్షలు, స్కాన్లు మరియు ఇతర సేవల నాణ్యత పైన ఆరా తీశారు, అనంతరం మంగళగిరి ఎయిమ్స్ సాధించిన పురోగతి పైన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బిట్ర శివన్నారాయణ, ఎస్సీ మోర్చా నాయకులు మేకల లక్ష్మణ్, బీజేవైఎం నాయకులు నవనీత్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు తుళ్ళి మిల్లి రామకృష్ణ, పంచుమర్తి ప్రసాద్, మునగాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం 2015లో నిర్మాణం రూ. 1,618 కోట్ల రూపాయలతో పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు మంగళగిరిలో 183 ఎకరాల విస్తీర్ణంలో కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ నిర్మాణం ప్రారంభించి, 2019కి పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందని దినకర్ అన్నారు. 2019లో సేవలు ప్రారంభించిన సమయానికి దేశంలోని మొత్తం ఎయిమ్స్‌లలో చిట్ట చివరి స్థానంలో ఉన్న మంగళగిరి ఎయిమ్స్ నేడు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ఎయిమ్స్‌లలో 8 వ స్థానంలో నిలవడం విశేషం.

**మంగళగిరి ఎయిమ్స్‌లో నాణ్యమైన వైద్య సేవలు:**

**1) ఓపి సేవలు:**

ఎయిమ్స్ ఇంచార్జ్ డైరెక్టర్ మరియు అధికారులు వివరిస్తూ, ఓపికి రూ. 10/- చొప్పున ప్రస్తుతం ప్రతి రోజు సగటున 4 వేల ఓపీలు ఇన్ పేషంట్లుగా ( రోగులతో పాటు అటెండెన్స్ క్రింద మరో 2 వేల మంది అదనంగా) సేవలు వినియోగించుకుంటున్నారు. 2025 - 26 సంవత్సరంలో 9.85 లక్షల మందికి ఓపి సేవలు అందిచగా ఈ సంవత్సరం 10 లక్షల మందికి ఓపి సేవల రికార్డ్ సృష్టించబోతోంది, 2019 నుండి ఇప్పటి వరకు 35.26 లక్షల మంది సేవలను పొందారు.

**2) ఆపరేషన్లు:**

2018 నుండి ఇప్పటి వరకు 22,081 మేజర్ ఆపరేషన్లు మరియు 9,238 మైనర్ ఆపరేషన్లు కలిపి మొత్తం 31,319 ఆపరేషన్లు జరిగాయి.

**3) డయాలిసిస్ సేవలు:**

35 పడకలతో డయాలసిస్ సేవలు అందించడం జరుగుతుంది, సంస్థ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 16,586 మందికి సేవలు అందించారు.

**4) రేడియాలజీ విభాగం సేవలు :**

రోజుకు 600 నుండి 700 మందికి ఎక్స్ రే సేవలు, 250 నుండి 300 మందికి అల్ట్రా సౌండ్ సేవలు, క్యాన్సర్ రోగులకు ఇప్పటి వరకు 6,225 ఆంకాలజీ రేడియేషన్ సేవలు అందించామని డాక్టర్లు తెలిపారు. 33 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక పెట్ స్కాన్, స్పెట్ స్కాన్ మరియు రేడియో థెరపీ సేవలు అందిస్తున్నారు. రోజుకు సగటున 80 కి పైగా ఎంఆర్ఐ స్కాన్లు మరియు 130 కి పైగా సిటి స్కాన్లు అతి తక్కువ ధరకు అందించడం జరుగుతుంది, ఎమర్జెన్సీ కేసులకు ఉచితంగా స్కాన్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 38 ల్యాబ్‌లలో ల్యాబ్ మరియు డయాగ్నస్టిక్ సేవలు ఇప్పటి వరకు 66,23,923 అందించగా, 2025 - 26 సంవత్సరంలో 21.85 లక్షల మందికి ఈ సేవలు అందాయి.

**5) తక్కువ ధరకు మందులు :**

అమృత్ క్రింద నాణ్యమైన ప్రత్యేక మందులు మరియు నమ్మదగిన ఇంప్లాంట్లు అతి తక్కువ ధరకు అందుబాటులో ఉన్నాయి మరియు ఆసుపత్రిలోని జన ఔషధి కేంద్రంలో అతి తక్కువ ధరకు మందులు లభిస్తున్నాయని రోగులను ప్రత్యక్షంగా కలిసి వారి నుండి తెలుసుకోవడం జరిగింది.

**6) ఆయుష్ ప్రారంభం:**

ఆయుర్వేద మరియు హోమియోపతి వైద్య సేవలను అందించే సదుపాయాలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.

**7) ఆయుష్మాన్ భారత్ ఐడి :**

ఇప్పటి వరకు 3,86,895 ఐడిలని ఇచ్చి 25,52,171 రికార్డులను లింక్ చేసి 10,42,947 రికార్డులను స్కాన్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చడం జరిగింది.

**8) డాక్టర్లు, ప్రొఫెసర్లు , నర్సింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది :**

45 రకాల డిపార్టుమెంట్లకు సంబంధించిన వివిధ విభాగాల్లో 42 డిపార్టుమెంట్ల సేవలు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 1,698 లో 210 మంది ఫెకల్టీ, 46 మంది నాన్ ఫెకలిటీ - జీపీ ఏ, 233 మంది సీనియర్ రెసిడెంట్లు, 246 మంది జూనియర్ రెసిడెంట్లు, 84 మంది నాన్ ఫెకలిటీ - జీపీ బి, 218 మంది సీనియర్ నర్సింగ్ సిబ్బంది, 504 మంది జూనియర్ నర్సింగ్ సిబ్బంది, 157 మంది నాన్ ఫెకలిటీ - జీపీ సిలు సేవలు అందిస్తున్నారు.

**9) విద్యార్థుల సంఖ్య:**

మొత్తం క్యాంపస్‌లో 70 రకాల కోర్సులకు సంబంధించిన 1280 జూమంది విద్యార్థులు ఉన్నారు, అందులో 623 మంది ఎంబీబీఎస్, 30 డిపార్ట్మెంట్లలో 243 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు 17 డిపార్టుమెంట్లలో 49 మంది సూపర్ స్పెషాలిటీ విద్యార్థులు ఉన్నారు. మిగతా విద్యార్థులు నర్సింగ్, హెల్త్ కేర్, ఎంఎస్సీ నర్సింగ్ తదితర విభాగాల్లో ఉన్నారు. 2019 - 24 మధ్య జగన్మోహన్ రెడ్డి హయాంలో రహదారికి అవసరమైన భూమిని ఎయిమ్స్ వద్ద సమకూర్చ లేదు, కనీసం ఎయిమ్స్‌కి అవసరమైన నీటి వసతి కల్పించడంలో విఫలం అయ్యారు అని లంకా దినకర్ తెలిపారు. 2024 లో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో ఏర్పడిన డబుల్ ఇంజిన్ సర్కార్ ఎయిమ్స్ రహదారికి అవసరమైన స్థలం మరియు ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన నీటి సరఫరాకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని లంకా దినకర్ పేర్కొన్నారు.

# ఏపిఎస్ఆర్టీసీ - పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపిఎస్ఆర్టీసీకు చెందిన ఖాళీ స్థలాలను వాణిజ్య ఆదాయం సమకూర్చుకునే ఉద్దేశంతో పారదర్శకమైన ఓపెన్ టెండర్ విధానంలో మాత్రమే ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇవ్వడం జరుగుతోంది. ప్రాజెక్టుల స్వభావాన్ని బట్టి లీజు కాలపరిమితి 5 సంవత్సరాలు, 15 సంవత్సరాలు, రిటైల్ ఆయిల్ అవుట్‌లెట్ల విషయంలో 20 సంవత్సరాలు మరియు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో Build-Operate-Transfer (BOT) ప్రాతిపదికన 33/49 సంవత్సరాల వరకు ఉంటుంది. ఏపిఎస్ ఆర్టీసీ స్థలాలను BOT ప్రాతిపదికన (పిపిపి విధానంలో) లీజుకు ఇవ్వడం 2005 సంవత్సరం నుండి అమలులో ఉంది. సంస్థ ఆర్థిక వనరులను పెంపొందించేందుకు చేపడుతున్న నిరంతర వాణిజ్య అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఈ కేటా యింపులు కాలానుగుణంగా నిర్వహించబడుతున్నాయి. గత 20 సంవత్సరాలలో ఏపిఎస్ఆర్టీసీకు చెందిన సుమారు 24.86 ఎకరాల స్థలాలను 29 ప్రాజెక్టులకు BOT ప్రాతిపదికన లీజుకు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం తిరుపతి బస్ టెర్మినస్ పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్టుకు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోని ప్రత్యేక సంస్థ అయిన నేషనల్ హైవే లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సాంకేతిక సహకారం అందిస్తోంది. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక బస్ టెర్మినస్‌ను ప్రయాణికులకు అందించడంతో పాటు పిపిపి విధానంలో స్థిరమైన వాణిజ్య ఆదాయం పొందడం లక్ష్యంగా ఉంది. ఇందుకు సంబంధించి ఓపెన్ టెండర్ విధానంలో పారదర్శకంగా స్థల కేటాయింపునకు అవసరమైన మార్గదర్శకాలను ప్రస్తుతం రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఏపిఎస్ఆర్టీసీకు చెందిన మిగతా ఖాళీ స్థలాలను పిపిపి విధానంలో కేటాయించడం లేదా అభివృద్ధి చేయడానికి సంబంధించి ఇతర ఎలాంటి ప్రతిపాదనలు పరిశీలనలో లేవు. భవిష్యత్తులో ఏపిఎస్ఆర్టీసీ ఖాళీ స్థలాలను పిపిపి విధానంలో అభివృద్ధి చేయుటకు సంబంధించి ఏవైనా ప్రతిపాదనలు వచ్చిన పక్షంలో, అవి పూర్తిగా ఓపెన్ టెండర్ విధానంలోనే చేపట్టబడతాయి. దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం అమలు చేస్తున్న PM e-Bus Sewa Scheme కింద అన్ని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు సబ్సిడీలను వినియోగించుకుంటూ అత్యాధునిక బస్ డిపోలు మరియు ఛార్జింగ్ స్టేషన్లను నిర్మిస్తున్నాయి. ఈ పథకానికి అనుగుణంగా ఏపిఎస్ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం మరియు నిర్వహణ కోసం అవసరమైన స్థలాలను సమగ్ర సమీక్ష అనంతరం గుర్తించి, మిగిలిన ఖాళీ స్థలాలను పిపిపి ప్రాతిపదికన దీర్ఘకాలిక లీజుకు కేటాయించడంపై తుది నిర్ణయం తీసుకోబడుతుంది. ఊహాగానాలు మరియు వాస్తవాలకు అనుగుణంగా లేని ఆధారరహిత వార్తల పట్ల ప్రజలు, ప్రయాణికులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, APPTD సంఘాలు, ఇతర సంబంధిత వర్గాలు అప్రమత్తంగా ఉండవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

# సంపాదకీయం

## డిజిటల్ సంకెళ్లు... తెరల వెనుక బందీలుగా మారిన యువత

నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతికత మానవ జీవితాన్ని ఎంతో సులభతరం చేసింది. అయితే, అదే సాంకేతికత యువతకు వ్యసనంగా మారి, వారి భవిష్యత్తును అంధకారం లోకి నెట్టేస్తుండటం ఆందోళనకరం. 'జెన్–జెడ్' తరం వారికి స్మార్ట్‌ఫోన్ అనేది కేవలం ఒక అవసరమైన వస్తువు మాత్రమే కాదు, అది ఒక వర్చువల్ ప్రపంచం. నిద్రలేచినప్పటి నుండి పడుకునే వరకు అంతేకాకుండా భోజనం చేసేటప్పుడు లేదా నడిచేటప్పుడు కూడా వారి వేళ్లు నిరంతరం స్క్రీన్‌పై కదులు తూనే ఉంటాయి. ఈ అధిక "స్క్రీన్ సమయం" యువతకు తీవ్ర హానికరమన్నడంలో సందేహం లేదు.

**"కేవలం ఐదు నిమిషాలు" అనే భ్రమ**

రీల్స్, మీమ్స్, చిన్న వీడియోలు మరియు నిరంతర నోటిఫికేషన్ల ప్రవాహం– ఇవన్నీ యువత మనస్సులను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయి. "కేవలం ఐదు నిమిషాలు చూసి పక్కన పెట్టేస్తాను" అని అనుకుని ఫోన్ చేతిలోకి తీసు కున్న యువత, ఆ డిజిటల్ వలయం నుండి బయటపడలేక గంటల తరబడి అందులోనే ఉండిపోతున్నారు.

**వాస్తవ జీవితానికి దూరం కావడం**

సోషల్ మీడియాలో వారికి వందలాది మంది "వర్చువల్" స్నేహితులు ఉండవచ్చు, కానీ తమ ఆనందాలను, బాధలను పంచుకోగలిగే నిజమైన స్నేహితుడు ఒక్కరు కూడా లేని పరిస్థితి తరచుగా కనిపిస్తుంది. పక్కనే కూర్చున్న కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి కూడా సమయం దొరకని పరిస్థితి ఏర్పడింది. విద్య మరియు కెరీర్ పట్ల నిర్లక్ష్యం. చదువు కోవాల్సిన మరియు కెరీర్‌ను నిర్మించుకోవాల్సిన సమయంలో, యువత లైక్స్, కామెంట్స్, ఆన్‌లైన్ గేమింగ్ మరియు మెటా వర్స్ వంటి భ్రమల వెంట పడుతూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు.

**శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై ప్రభావం**

అధిక స్క్రీన్ సమయం కేవలం సమయాన్ని హరించడమే కాదు, యువత ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తోంది.

**మానసిక ఆరోగ్య సమస్యలు**

సోషల్ మీడియాలో ఇతరుల కృత్రిమమైన, ఆకర్షణీయంగా చూపించుకునే జీవనశైలితో తమను తాము పోల్చుకోవడం వల్ల, యువత తీవ్రమైన ఒత్తిడి, కుంగుబాటు (డిప్రెషన్) మరియు ఒంటరితనానికి గురవుతున్నారు.

**శారీరక క్షీణత**

గంటల తరబడి ఒకే చోట కూర్చుని స్క్రీన్‌లను చూడటం వల్ల ఊబకాయం, కంటి సమస్యలు, నిద్రలేమి మరియు నడుము నొప్పి వంటి సమస్యలు యువతలో కూడా సాధారణ మైపోయాయి. గతంలో నేరస్థులను బంధించడానికి ఇనుప సంకెళ్లను ఉపయోగించేవారు. కానీ నేడు, యువతను బంధిం చడానికి లాఠీ దెబ్బలు గానీ, ఇనుప సంకెళ్లు గానీ అవసరం లేదు; వారి చేతుల్లోని "స్మార్ట్ స్క్రీన్‌లు" వారిని స్వచ్ఛందంగానే బందీలుగా మారుస్తున్నాయి!

**ఎవరు మారాలి?**

ఈ డిజిటల్ వ్యసనం నుండి యువతను రక్షించడానికి వారిని కేవలం మందలించడం సరిపోదు; తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కూడా ఈ బాధ్యతను స్వీకరించాలి. కుటుంబాలు 'డిజిటల్ డిటాక్స్' కోసం సమయాన్ని కేటాయించుకోవాలి– అంటే, ప్రతిరోజూ కొన్ని గంటల పాటు కుటుంబ సభ్యులం దరూ తమ ఫోన్‌లను పక్కనపెట్టి, ఒకరితో ఒకరు మాట్లాడు కోవాలి. యువత ఇంటి తెరల పరిమితుల నుండి బయటకు వచ్చి, శారీరక క్రీడల కోసం ఆట మైదానాలకు వెళ్లి, ప్రకృతి మధ్య సమయం గడపాలి. సాంకేతికత మనల్ని పాలించకూ డదు; దానికి బదులుగా, మనం సాంకేతికతను నియం త్రించాలి. "తెరపై స్క్రోల్ చేసే వేలు, భవిష్యత్తును తీర్చిదిద్దే కలంగా మారాలి." యువతరం స్మార్ట్‌ఫోన్‌ల మాయ నుండి విముక్తి పొందక, నిజ జీవితంలోని అద్భుతాలను, బాధ్యతలను గుర్తించకపోతే, మనం యాంత్రికంగా, సృజనాత్మకత లేని భవిష్యత్ తరాన్ని చూసే ప్రమాదం ఉంది. మన యువతకు మార్గనిర్దేశం చేయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవా సంస్థలకు ఖచ్చితంగా ఒక పాత్ర ఉంది. చివరికి ఎంపిక యువత చేతిలోనే ఉంది, వారు డిజిటల్ ప్రపంచానికి బందీలుగా మిగిలిపోతారా, లేక నిజ ప్రపంచంలో విజేతలుగా నిలుస్తారా? వారు పరిస్థితులను మార్చి, సరైన నిర్ణయం తీసుకుని, నిజ జీవితంలో విజయం సాధిస్తారని ఆశిద్దాం.

## ఏపీ సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్ కుమార్ ఐఏఎస్

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జూన్ 12, 2026వ తేదీ శుక్రవారం అభిషేక్ కుమార్ ఐఏఎస్, అడిషనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయం 2వ ఫ్లోర్‌లోని ఆయన ఛాంబర్ వద్ద శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అభిషేక్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు తొలుత APCRDA ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాస్, కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామ రాజు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అభిషేక్ కుమార్‌కి APCRDAలోని పలు విభాగాల ముఖ్య అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ సంబంధాన్ని నిలదీస్తున్న భార్యను హత్య చేసిన భర్త

**- బోడసకుర్రు టిడ్కో గృహాల వద్ద భార్యను హత్య చేసి పరారైన భర్త - పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్న మృతురాలి బంధువులు**





**అల్లవరం, (రాజధాని వార్తలు):** వేరొక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్న భర్తను నిలదీస్తున్న కారణంగా ఆ భార్యను హత్య చేసి పరారయ్యాడు ఓ భర్త. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో నివాసాలలోని ఏ బ్లాక్ 17వ నంబర్ ఇంటిలో ఓ మహిళ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పరమట రామలక్ష్మి (35) అనే మహిళను ఆమె భర్త శ్రీనుబాబు హత్య చేసినట్లు బంధువులు ఆరోపించారు. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి గ్రామానికి చెందిన పరమట శ్రీనుబాబుకు అమలాపురం శ్రీరామ నగర్ కాలనీకి చెందిన రామలక్ష్మికి వివాహమయ్యింది. వీరికి అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో గృహ సముదాయంలో టి8 బ్లాక్లో ఇల్లు మంజూరు అయింది. అయితే బ్యాంకు ఋణం కట్టకపోవడంతో ఇంటికి తాళం వేయడంతో శ్రీనుబాబు కుటుం బం జిఎఫ్ 2 బ్లాకులో అద్దెకు ఉంటున్నారు. అయితే టిడ్కో గృహ సముదాయంలో వేరొక బ్లాక్ డబల్ బెడ్ రూమ్‌లో నివాసం ఉంటున్న మరో స్త్రీతో శ్రీనుబాబు అక్రమ సంబంధం కొనసా గిస్తున్నాడని బంధువులు ఆరోపించారు. ఈ విషయంపై భార్యా భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీనుబాబు శుక్రవారం రాత్రి రామలక్ష్మిని హత్య చేసి పరారైనట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై గతంలో పలుమార్లు అల్లవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసినప్పటికీ శ్రీనుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మృతురాలి సోదరి ఆరోపించారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దారుణం జరిగిందని మృతురాలి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అల్లవరం పోలీసులపై స్థానిక మహిళలు సంచలన ఆరోపణలు చేశారు. లంచాల మత్తులో కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారని, బాధితుల ఫిర్యాదులను పట్టించుకో వడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి దృష్టికి అల్లవరం పోలీసుల వ్యవహారం తీసుకు వెళ్లాలని వేడుకున్నారు.

**జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానన్నందుకు హత్య చేసి ఉంటాడా...**

శ్రీనుబాబు మరొక మహిళతో అక్రమ సంబంధం కొనసాగి స్తున్న నేపథ్యంలో ఆ స్త్రీతో శ్రీనుబాబు సన్నిహితంగా ఉన్న ఫోటోలు భార్య రామలక్ష్మికి ఎవరో ఇచ్చారని ఆ ఫోటోలను తీసుకొని సోమవారం అమలాపురంలో జరిగే గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేస్తానని భార్య రామలక్ష్మి భర్తతో చెప్పడంతో ఎలా గైనా భార్యను అడ్డు తొలగించుకోవాలని శ్రీనుబాబు ఈ హత్యకు పాల్పడి ఉంటాడని బంధువులు ఆరోపించారు. రామలక్ష్మి ఒంటిపై ఏ విధమైన గాయాలు గాని, రక్తపు మరకలు గాని లేకపోవడంతో ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసి ఉంటాడని బంధువులు ఆరోపించారు. రామలక్ష్మి ప్రతిరోజు ఉదయం లేచి ఆమెకు ఉన్న రెండు పశువుల వద్దకు వెళ్లి పాలు తీసుకొని చుట్టుపక్కల వారికి పాలు వేస్తుండేదని శనివారం ఉదయం ఎంతసేపటికి రామలక్ష్మి రాకపోవడం, ఆమె నివాసం ఉన్న ఫ్లాట్ గది గొళ్ళెం పెట్టి ఉండడం తమకు పాలు కూడా పోయకపోవడం పశు వులు అరుస్తూ ఉండటం గమనించిన స్థానికులు అల్లవరం పోస్టులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి గది గొళ్ళెం తీసి చూడగా రామలక్ష్మి విగత జీవితగా పడి ఉండటాన్ని గమనిం చారు. అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి హత్యకు గల పూర్తి కారణాలు, ఆరోపణల నిజా నిజాలపై పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమా ర్టం నిమిత్తం అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**- 29 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే ఆనందరావు**



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అనారోగ్యంతో బాధ పడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం నియోజకవర్గ పరిధిలోని అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడు తున్న నిరుపేద బాధితులకు అండగా నిలిచే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య మంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. నియోజకవ ర్గానికి చెందిన మొత్తం 29 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.18 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఆనంద రావు చేతుల మీదుగా బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం చేయించుకోలేక సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప వరమని ఎమ్మెల్యే అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను గుండెలకు హత్తుకుని ఆదుకోవడంలో మన కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన నిధులు మంజూరయ్యేలా తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని దానికి అనుగుణంగానే ఈరోజు పెద్ద ఎత్తున చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమి స్తున్నారని భవిష్యత్తులోనూ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడూ ముందుండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కష్ట సమయంలో తమ దరఖాస్తులపై ప్రత్యేక చొరవ తీసుకుని, నిధులు త్వరగా మంజూరయ్యేలా చేసిన ప్రియతమ ఎమ్మెల్యేకి, అలాగే కూటమి ప్రభుత్వానికి వారు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రెండో రోజు టేబుల్ టెన్నిస్ విజేతలు వేరే...

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం శ్రీ ప్రకాష్ ఎనర్జీ పాఠశా లలో జరుగుతున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో రెండవ రోజు విజేతల వివరాలను పాఠశాల డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ సిహెచ్ రవి ప్రకాష్ వెల్లడించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆయన తెలు పుతూ అండర్ 11 విభాగంలో బాలికల నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మెషిక గోవిందరాజు (డిటిటిఏ), నీతి అఫ్రోజ్ (ఫన్ టైం), బాలుర విభా గంలో పి వీర సాత్విక్ (ఫన్ టైం), మహా సవిన్ పుల్ల (ఫన్ టైం), అండర్ 13 విభాగం బాలికల నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో శ్రీకర లాస్య (ఫన్ టైం), హేత్విక కొల్లి (ఫన్ టైం), బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో జె వైభవ్ (ఫన్ టైం), జి తరుణ్ తేజ (ఫన్ టైం)లు, అండర్ 15 విభాగంలో బాలికల నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో శ్రీకర లాస్య (ఫన్ టైం), హెత్విక కొల్లి (ఫన్ టైం)లు, బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఎన్ వేదాంష్ (ఫన్ టైం), నల్ల మోక్షజ్ఞ తేజ (ఫన్ టైమ్)లు విజేతలగా నిలిచి




నట్టు చెప్పారు. ర్యాంకింగ్ పోటీలు గాని నిర్వహించిన రెండో రోజు పోటీలు నిర్ణీత సమయంలో ముగించిన రెఫరీ సింగ రాజులు రవి ప్రకాష్ అభినందించారు. కాగా విజేతలకు ఆం ధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ పి విశ్వనాథం చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ చీఫ్ రిఫరీ డా. డివై ఎస్ వై శర్మ పాల్గొనగా రిఫరీలను నిర్వాహకులు ఘనంగా అభినందించారు.

## బచ్చు ఫౌండేషన్ విద్యార్థి ట్రిపుల్ ఐటి ఎంపిక



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మున్సిపల్ హైస్కూల్ అయోధ్యరామపురం విద్యార్థిని వి.వి.డి.చాందిని పదవ తరగతిలో 584 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించి ఓపెన్ కేటగిరీలో ట్రిపుల్ ఐటి శ్రీకాకుళం క్యాంపస్‌లో సీటు సాధించినట్లు ప్రధానోపాధ్యా యులు తోటకూర సాయిరామ కృష్ణ అన్నారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ చాందినికి అభినందనలు తెలిపారు. తమ పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషికి ఇది తార్కాణం అని పేర్కొంటూ విద్యార్థులను తమ స్కూల్‌లో చేర్పిం చాలని కోరారు. విద్యార్థినికి, పాఠశాల అధ్యాపక బృందానికి ఎంఈఓలు ఎన్.లక్ష్మీ తులసి, పి.పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ బలుసు శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ అక్కిన చక్రధర్ తదితరులు అభినం దనలు తెలిపారు.

## ఓటర్ల వెరిఫికేషన్‌కు పార్టీలు సహకరించాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఈ నెల 15వ తేదీ నుంచి జూలై 14 వరకు జరగనున్న ఓటర్ల వెరిఫికేషన్‌కు ఓటర్లు అయిన ప్రజలంతా బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని ఎన్ని కల సహాయ అధికారి, మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో భాగంగా బిఎల్‌వోలు ఇళ్లకు వచ్చే సమయంలో ఓటర్లంతా వారి ప్రస్తుత కాలం పాస్పోర్ట్ ఫోటోతో అందుబాటులో ఉండాలన్నారు. ఆ సమ యంలో ఎన్యూమ్యారేషన్ ఫారంపై ఫోటో అతికించి సంతకం చేయాల్సిన ఉంటుందన్నారు. లేదంటే ఓటర్ జాబితాలో పేరు తొలగిపోయే అవకాశం ఉంటుందన్నారు. అలాగే పూర్వీకుల వివరాలు వారికి చెప్పి ఓట్లు కాపాడుకోవాలన్నారు. కావున ప్రజ లంతా ఈ విషయంలో పార్టీల నాయకులు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా శిక్షణలో ఓటర్ జాబితా పరిశీలనపై నాయకులు పర్యవేక్షణ ఉండేలా చూడాలని కమిషనర్ కనకారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన జనుపల్లి సత్యనారాయణ కుటుం బాన్ని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు శనివా రం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రభుత్వం తరపున కొత్త ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తక్షణ సహాయం కింద వంటగ్యాస్ సిలిండర్, నగదు సహాయాన్ని ఆయన అందజేశారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉం టామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో దంతు లూరు వాసు రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జంపన వెంకటేశ్వ రరాజు, సొసైటీ అధ్యక్షులు నడింపల్లి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐశ్వర్యారాయ్‌ని ఆంటీ అనడంలో తప్పేముంది?




నటీనటుల మధ్య సంభాషణలు.. ఒకరిపై ఒకరు చేసే వ్యాఖ్యలు తరచుగా వివాదాలకు దారితీస్తుంటాయి. ముఖ్యంగా బాలీవుడ్‌లో స్టార్స్ మధ్య ఉండే సంబంధాలు, పబ్లిక్ వేదికలపై వారు మాట్లాడే మాటలు మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతుంటాయి. కొన్నిసార్లు నటీనటులు ఎంతో సాధారణంగా అన్న మాటలు కూడా అభిమానుల మధ్య ..పరిశ్రమలో చర్చకు, మనస్పర్థలకు కారణమవుతుంటాయి. ఇలాంటి ఓ పాత ఐకానిక్ వివాదం బాలీవుడ్ స్టార్స్ సోనమ్ కపూర్ – ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ మధ్య చోటు చేసుకుంది. ఓ సందర్భంలో 36 ఏళ్ల వయసులో ఉన్న ఐశ్వర్య రాయ్‌ను సోనమ్ కపూర్ బహిరంగంగా ఆంటీ అని పిలవడం ఇండస్ట్రీ వర్గాలలో పెద్ద సంచలనం సృష్టించింది. ఒక యువ నటి అంతటి సీనియర్ .. క్రేజ్ ఉన్న అగ్ర కథానాయకిని అలా సంబోధించడంపై అప్పట్లో మీడియాలో రకరకాల కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో సోనమ్ కపూర్ తన మాటలను సమర్థించుకుంటూ ఆసక్తికర వివరణ ఇచ్చారు. ఐశ్వర్య రాయ్ తన తండ్రి అనిల్ కపూర్‌తో కలిసి స్క్రీన్ పంచుకున్నారని.. ఆయనకు జోడీగా నటించారని సోనమ్ గుర్తు చేశారు. ఆ రకంగా చూస్తే ఐశ్వర్య తనకంటే ఎంతో సీనియర్ అని.. అందుకే తాను ఆమెను ఆంటీ అని పిలవడంలో తప్పులేదని భావించినట్లు సోనమ్ స్పష్టం చేశారు. ఈ వివరణ వివాదాన్ని సర్దుమణిగేలా చేయడం పక్కన పెడితే, మరింత చర్చకు దారి తీసింది. సినిమా ఇండస్ట్రీలో వయసు, వారి సీనియారిటీని ఉద్దేశించి చేసే వ్యాఖ్యల పట్ల నటీమణులు చాలా సున్నితంగా ఉంటారు. ఐశ్వర్య రాయ్ వంటి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన నటిని ఆంటీ అనడం ఆమె అభిమానులకు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది. అయినా ఐశ్వర్యరాయ్ ఈ వివాదంపై ఎన్నడు బహిరంగంగా స్పందించి రచ్చ చేయలేదు. తనదైన హుందాతనాన్ని కాపాడుకున్నారు.

కానీ ఇరు వర్గాల మధ్య కొంతకాలం పాటు ప్రచ్ఛన్న యుద్ధం నడిచిందనే ప్రచారం జరిగింది. ఈ తరహా సంఘటనలు చిత్ర పరిశ్రమలో తరం మారేటప్పుడు వచ్చే మార్పులను, ఆలోచనా విధానాలను ప్రతిబింబిస్తాయి. కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చే యువ నటీనటులు సీనియర్లను గౌరవించే క్రమంలో లేదా కుటుంబ బంధాల కోణంలో మాట్లాడినప్పుడు అది గ్లామర్ ప్రపంచంలో భిన్నంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. గ్లామర్ ఫీల్డ్‌లో వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే అయినా ఇలాంటి ట్యాగ్‌లు ఇమేజ్‌పై ప్రభావం చూపుతాయనే ఆందోళన ఉంటుంది. సెలబ్రిటీల వ్యక్తిగత ముచ్చట్లు..పబ్లిక్ కామెంట్లు ఎప్పుడూ నిశిత పరిశీలనకు గురవుతాయి. సోనమ్ కపూర్ చేసిన ఆనాటి వ్యాఖ్యలు బాలీవుడ్ చరిత్రలో మరపురాని క్రేజీ అనెక్డోట్‌గా మిగిలిపోయాయి. కాలక్రమేణా సోనమ్ కపూర్ కూడా ఇండస్ట్రీలో సీనియర్‌గా ఎదిగారు. గతంలో జరిగిన చిన్నపాటి వివాదాలు స్టార్స్ మధ్య సంబంధాలను తాత్కాలికంగా చేసినప్పటికీ కాలక్రమేణా వాటిని మర్చిపోయి ముందడుగు వేయడం విశేషం.

# క్లాస్ ఎమోషన్స్ తర్వాత మాస్ రాజా పక్కా మాస్ రూట్!




మాస్ మహారాజా రవితేజ – కోలీవుడ్ కమర్షియల్ మాస్టర్ హరి కాంబినేషన్‌లో ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందనే వార్త ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్ – సోషల్ మీడియా బజ్ ఆధారంగానే కాంబోపై ట్రేడ్‌లో అంచనాలు రేకెత్తుతున్నాయి. ఈ క్రేజీ కాంబినేషన్ గనుక నిజమైతే వెండితెరపై ఇద్దరు కలిసి ఎలాంటి సంచలనాన్ని సృష్టిస్తారు? అసలు వీరి కలయికలో ఎలాంటి కథాంశంతో సినిమా వచ్చే అవకాశం ఉందనే దానిపై ఆసక్తికర చర్చ మొదలైంది. హరి మేకింగ్ శైలి గురించి సౌత్ సినిమా ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. సామి, ఆరు, వేల్, సింగం వంటి చిత్రాలతో మాస్ యాక్షన్ పల్స్‌ను పక్కాగా పట్టుకున్న దర్శకుడాయన. బుల్లెట్ వేగంతో పరిగెత్తే స్క్రీన్‌ప్లే, హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్, పవర్‌ఫుల్ హీరో ఎలివేషన్స్ హరి సినిమాల్లో కామన్ ఎలిమెంట్స్. రవితేజకు ఉండే వింటేజ్ బాడీ లాంగ్వేజ్, లౌడ్ డైలాగ్ డెలివరీ, అన్‌మ్యాచ్‌డ్ స్క్రీన్ ఎనర్జీ ఇండస్ట్రీలో ప్రత్యేకమైనవి. అలా ఇద్దరి బలాలు కలిస్తే తెరపై యాక్షన్ మాత్రమే కాదు. మాస్ మహారాజా మార్క్ వినోదం –ఎనర్జీ కూడా పీక్స్‌లో ఉంటాయని చెప్పొచ్చు. ఈ కాంబినేషన్ గనుక లాక్ అయితే ఖచ్చితంగా అన్‌అపాలజిటిక్ అవుట్ అండ్ అవుట్ మాస్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లేదా మైండ్ బ్లోయింగ్ కాప్ డ్రామా ఎంచుకునే అవకాశం ఉంది. రవితేజ కెరీర్‌లో విక్రమార్కుడు లాంటి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలు ఆల్–టైమ్ క్లాసిక్స్‌గా నిలిచాయి. హరి మార్క్ –సింగం–తరహా అగ్రెసివ్ అండ్ సిన్సియర్ పోలీస్ క్యారెక్టరైజేషన్‌కు రవితేజ ఎనర్జీ తోడైతే అది బాక్సాఫీస్ వద్ద పూనకాలు తెప్పించడం ఖాయం. కాప్ స్టోరీ కాకపోయినా పల్లెటూరి లేదా మైగ్రేటెడ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే బలమైన ఫ్యామిలీ సెంటిమెంట్ .. లౌడ్ యాక్షన్ డ్రామాను ఈ కాంబోలో ఆశించొచ్చు. ప్రస్తుత సమీకరణాల పరంగా చూస్తే రవితేజ కెరీర్ ప్లానింగ్‌లో ఈ సినిమా చాలా కీలకమైన మలుపు కానుంది. ప్రస్తుతం రవితేజ దర్శకుడు శివ నిర్వాణ రూపొందిస్తున్న ఇరుముడి చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఆగస్టులో విడుదల కాబోతున్న ఈ పీరియాడిక్ ఫ్యామిలీ డ్రామాలో రవితేజ క్లాస్ ఎమోషనల్, అయ్యప్ప స్వామి భక్తుడిగా విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు.

ఇరుముడిలాంటి హృదయాలకు హత్తుకునే క్లాస్ ఎమోషనల్ సినిమా తర్వాత.. రవితేజ మళ్లీ సొంత మాస్ రూట్‌లోకి రావడానికి దర్శకుడు హరి ప్రాజెక్ట్ పవర్‌ఫుల్ కౌంటర్ బ్యాలెన్స్‌లా పనిచేస్తుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ట్రేడ్ ప్రొడక్షన్ పరంగా కూడా ఈ కాంబినేషన్‌కు చాలా అడ్వాంటేజెస్ ఉన్నాయి. దర్శకుడు హరి చాలా వేగంగా సినిమాలను పూర్తి చేయడంలో దిట్ట. భారీ బడ్జెట్లతో నెలల తరబడి షూటింగులు లాగకుండా అనుకున్న సమయానికి పక్కా ప్లానింగ్‌తో అవుట్‌పుట్ తేవడం ఆయన శైలి. రవితేజ కూడా వేగంగా సినిమాలు చేయడానికి ఇష్టపడే హీరో. కాబట్టి ఈ కాంబో పట్టాలెక్కితే కొన్ని నెలల వ్యవధిలోనే భారీ కమర్షియల్ బొమ్మ సిద్ధమైపోతుంది. పైగా హరి సినిమాలకు తెలుగు, తమిళ రెండు భాషల్లోనూ మంచి మార్కెట్ ఉండటం వల్ల పక్కా పాన్–సౌత్ ప్రాజెక్ట్‌గా బాక్సాఫీస్ వద్ద క్రేజ్ తెచ్చుకుంటుంది.

# పెద్ది విన్నింగ్ షాట్ కొట్టాడు కానీ..



ఈ రోజుల్లో హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు తొలి వీకెండ్ తర్వాత వసూళ్లు బాగా పడిపోతున్నాయి. ఒకసారి పడ్డాక, వసూళ్లు పుంజుకోవడం కష్టమవుతోంది. అలాంటిది డివైడ్ టాక్‌తో మొదలైన 'పెద్ది' సినిమా రెండో వీకెండ్లో పుంజుకున్న తీరు అనూహ్యామే. చాన్నాళ్ల తర్వాత వచ్చిన పెద్ద హీరో సినిమా కావడం.. కమర్షియల్ హంగులకు తోడు కథాబలం కూడా ఉన్న సినిమా కావడం.. టికెట్ల ధరలు కూడా తగ్గించడం.. జనాలు థియేటర్లకు రావడానికి తోడ్పడింది. నిన్న ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ 'పెద్ది'కి చాలా థియేటర్లలో హౌస్ ఫుల్స్ పడ్డాయి. సింగిల్ స్క్రీన్ల ముందు రెండో వీకెండ్లో హౌస్ ఫుల్ బోర్డులు పెట్టడం అంటే ఈ రోజుల్లో అరుదైన విషయమే. వీక్ డేస్‌లో సినిమా వీక్ అవడం చూసి తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు బ్రేక్ ఈవెన్ అవుతుందా.. బయ్యర్లు సేఫ్ అవుతారా లేదా అన్న సందేహాలు కలిగాయి. కానీ మ్యాచ్ చివర్లో విన్నింగ్ షాట్ కొట్టినట్లే.. పెద్ది థియేట్రికల్ రన్ చివర్లో భలేగా పెర్ఫామ్ చేసింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా అన్ని ఏరియాల్లో 'పెద్ది' సినిమా సేఫ్ జోన్లోకి వచ్చేసింది. ఐతే పెద్ది విన్నింగ్ షాట్ ఏపీ, తెలంగాణకే పరిమితం. ఇంకెక్కడా ఈ సినిమా బ్రేక్ ఈవెన్ అవ్వలేదు. కర్ణాటకలో బాగా ఆడినప్పటికీ.. పెట్టుబడి భారీ మొత్తంలో పెట్టడంతో అక్కడ సినిమా నష్టాలే మిగిల్చింది. తమిళనాడు, కేరళలో 'పెద్ది' ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది.

హిందీలో ఓమాదిరిగా ఆడుతోంది కానీ.. అది సరిపోదు. ఈ చిత్రాన్ని హిందీలో జియో స్టూడియోస్ గట్టిగా ప్రమోట్ చేసి రిలీజ్ చేసింది కానీ.. ఆశించిన ఫలితం అయితే రాలేదు. పెట్టుబడిలో చాలా వరకు నష్టపోయినట్లే. ఇక 'పెద్ది' సినిమాకు అతి పెద్ద షాక్ అంటే యుఎస్‌లోనే. రూ.40 కోట్లకు పైగా పెట్టి హక్కులు తీసుకున్న ప్రత్యంగర సినిమాస్ సగానికి సగం నష్టపోయినట్లు తెలుస్తోంది. 6.5 మిలియన్ డాలర్లు రాబట్టాల్సిన సినిమా కాస్తా 4 మిలియన్ల మార్కును కూడా దాటడం కష్టంగా ఉంది. మొత్తంగా చూస్తే 'పెద్ది'ని పక్కా లోకల్ హిట్‌గా చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల అవతల మాత్రం సినిమా డిజాస్టరే.

# 'మాకు అదే ముఖ్యం'.. కరుప్పు డైరెక్టర్ స్ట్రాంగ్ కౌంటర్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య లీడ్ రోల్‌లో తెరకెక్కిన కరుప్పు సినిమా విడుదల తర్వాత వచ్చిన విమర్శలకు దర్శకుడు, నటుడు ఆర్జే బాలాజీ తనదైన శైలిలో స్పందించారు. మూవీ సక్సెస్ ను పక్కనపెట్టి కొందరు వ్యక్తిగత అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, తమకు మెయిన్ ఆడియన్స్ రెస్పాన్స్ అని ఆయన స్పష్టం చేశారు. తాజాగా మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కరుప్పు సినిమా కోసం తాను మూడేళ్లకు పైగా కష్టపడ్డానని ఆర్జే బాలాజీ తెలిపారు. కథ రాయడం నుంచి తెరకెక్కించడం వరకు ఎంతో కష్టపడ్డానని చెప్పారు. సినిమా విజయం సాధించిన తర్వాత ఫ్యామిలీ మెంబర్స్‌తో పాటు నిర్మాత కుటుంబంతో కలిసి గుడికి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. "నా కష్టం లేకపోయి ఉంటే నిర్మాత అంత సంతోషంగా నా వెంట వచ్చేవారు కాదు" అంటూ తన రోల్ ఎంత కీలకమో పరోక్షంగా చెప్పుకొచ్చారు. సినిమా విడుదల సందర్భంగా ఎదురైన వివాదాలపై కూడా ఆయన రెస్పాండ్ అయ్యారు. కొందరు సినీ సెలబ్రిటీలు మూవీపై చేసిన కామెంట్స్‌ను ఉద్దేశిస్తూ, "వాళ్లు ఎందుకు అలా మాట్లాడుతున్నారో నిర్మాతే నాకు కాల్ చేసి ప్రశ్నించారు" అని తెలిపారు. అయితే ఆ విమర్శలను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆర్జే బాలాజీ అభిప్రాయపడ్డారు. తాను దర్శకుడిగా, రచయితగా, నటుడిగా సినిమాను అత్యంత నిజాయితీతో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చానని ఆర్జే బాలాజీ అన్నారు. సినిమా ప్రమోషన్ల విషయంలో కూడా తన వంతు బాధ్యత పూర్తిగా కంప్లీట్ చేశానని చెప్పారు. నిర్మాతలు సంతోషంగా ఉన్నారని, హీరో సూర్య కూడా రిజల్ట్‌పై ఆనందంగా ఉన్నారని వెల్లడించారు. మొత్తం మూవీ టీమ్ అంతా సక్సెస్ మోడ్‌లో ఉందని తెలిపారు. అలాగే కొందరు వ్యక్తులకు సినిమా నచ్చిందా లేదా అనేది తమకు ముఖ్యమేమీ కాదని స్పష్టం చేశారు. "అముక్కి నచ్చిందా? ఇంకొకరికి నచ్చిందా? అనే దానికంటే ప్రేక్షకులకు నచ్చిందా లేదా అన్నది అసలు విషయం" అని వ్యాఖ్యానించారు. చివరికి సినిమా చూసే ప్రేక్షకులే ఫైనల్ తీర్పు చెబుతారని, అదే తాము గౌరవించే నిర్ణయమని చెప్పారు. తమపై విమర్శలు చేసిన వారు పెద్దవారేనని, వాళ్లకు తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉందని కూడా ఆర్జే బాలాజీ పేర్కొన్నారు. అయితే ఆ అభిప్రాయాల కంటే నిర్మాతల సాటిస్ఫికేషన్, ప్రేక్షకుల రెస్పాన్స్ తమకు ఎక్కువ ఆనందాన్ని ఇస్తాయని చెప్పారు. నిర్మాతలు లాభాలు పొందారని, తాము పెట్టిన కష్టానికి తగిన ఫలితం దక్కిందని తెలిపారు. సినిమా కోసం తాను చేయాల్సిన పని నిజాయితీగా చేశానని, దానికంటే ఎక్కువగా ఇంకేం చేయలేనని ఆర్జే బాలాజీ క్లారిటీ ఇచ్చారు. రిజల్ట్ తమకు పాజిటివ్‌గా వచ్చిందని, అందుకే తాము సంతోషంగా ఉన్నామని చెప్పారు. సినీ వరల్డ్‌లో ఎప్పుడూ విమర్శలు, ప్రశంసలు రెండూ సహజమే. అయితే చివరికి ప్రేక్షకుల రెస్పాన్స్ మాత్రమే ఒక మూవీ సక్సెస్ ను డిసైడ్ చేస్తుంది. అదే విషయాన్ని ఆర్జే బాలాజీ మరోసారి గుర్తు చేస్తూ.. పర్సనల్ కామెంట్స్ కన్నా ప్రజల ప్రేమ గొప్పదని తన రెస్పాన్స్ ద్వారా చెప్పకనే చెప్పారు.

# పీజీఆర్ఎస్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలి

## - ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం
## - విజయనగరం ప్రజాదర్బార్‌లో మంత్రి కొండపల్లి





**గజపతినగరం, (విజయనగరం), (రాజధాని వార్తలు):** ప్రజా దర్బార్‌తో సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయనగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 45 ఫిర్యాదులు అందినట్లు కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యుత్‌లో వోల్టేజ్ సమస్యపై తక్షణమే మూడు ఫిర్యాదులను పరిష్కరించారు. మిగిలిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఫోన్లో మంత్రి ఆదేశించారు. మంత్రి కొండపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో కూడా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని... ప్రతి సోమవారం మండల కార్యాలయాలలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఆయా మండలాల ప్రజలు వినియోగించుకోవాలని, పి జి ఆర్ ఎస్‌లో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు తెలిపారు. ఇదే సందర్భంలో పి జి ఆర్ ఎస్‌లో వచ్చిన ప్రతి ఫిర్యాదును కూడా సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా అధికారులు నిలబడాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రతి సమస్యను పారదర్శకంగా పరిష్కరించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జరిగిందని మంత్రి కొండపల్లి తెలిపారు.

# జలధార-జలహారతి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్




**విజయనగరం, (రాజధాని వార్తలు):** జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతున్న జలధార-జలహారతి కార్యక్రమాల పురోగతిపై శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో చేపడుతున్న పనుల పురోగతి, భూగర్భ జలాల పరిరక్షణ చర్యలు, తాగునీటి వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పాల్గొని జిల్లాలో జలధార-జలహారతి కార్యక్రమం అమలు స్థితిగతులను వివరించారు. అదేవిధంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి శారదా దేవి, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోవిందరావు, గ్రౌండ్ వాటర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

## - జూన్ 17న నార్త్ రాజుపాలెంలో మెగా జాబ్ మేళా
## - జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థచే పోస్టర్ ఆవిష్కరణ




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల జూన్ 17వ తేదీన కోవూరు నియోజకవర్గంలో నిర్వహించ బోయే భారీ మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యుం, ఏపీఎస్ఎస్డిసీ జిల్లా అధికారి శ్రీధర్‌లు మెగా జాబ్ మేళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిచే పోస్టర్ ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో ఉదయం 9 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 15 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, వీటి ద్వారా దాదాపు 2100 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే వివరించారు. 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, డిప్లొమా, బీ.టెక్, బీ.ఫార్మసీ, పీజీ చదివిన అభ్యర్థులందరికీ వారి అర్హతలకు తగిన ఉద్యోగాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. 18 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాల వయస్సు కలిగినవారు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థుల విద్యార్హతలు, అనుభవాన్ని బట్టి నెలకు కనీసం రూ.12,000 నుంచి గరిష్ఠంగా రూ.25,000 వరకు జీతం ఉంటుందని, కొన్ని కంపెనీలలో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారని తెలిపారు. నియామకమైన వారు కంపెనీల అవసరాలను బట్టి నెల్లూరు, నాయుడుపేట, ముత్తుకూరు సెజ్, శ్రీసిటీ సెజ్‌తో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైవంటి నగరాల్లో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కోవూరు నియోజకవర్గంలో స్థానిక యువతకు ఉద్యోగాలు అందించేందుకు నిరంతరం కృషి జరుగుతోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో స్థానిక అవసరాల కోసం మండల స్థాయిలో 7 మినీ జాబ్ మేళాలు నిర్వహించగా, 698 మంది హాజరయ్యారని, అందులో 277 మంది ఎంపికయ్యారని తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటివరకు నియోజకవర్గం, జిల్లా స్థాయిలో 3 మెగా జాబ్ మేళాలు నిర్వహించామని, వీటికి 798 మంది అభ్యర్థులు హాజరు కాగా 378 మంది ప్రతిష్టాత్మక కంపెనీలకు ఎంపికయ్యారని ఎమ్మెల్యే వెల్లడించారు. యువత నైపుణ్యాలను ఉద్యోగాలుగా మార్చేందుకు ఈ జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని, జూన్ 17న జరిగే ఈ మెగా జాబ్ మేళాకు అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో హాజరై సద్వినియోగం చేసుకోవాలని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని మరుపల్లి సమీపానగల ఓలం కంపెనీ వద్ద జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందారు. పోలీసులు కథనం ప్రకారం, రామభద్రపురం గ్రామానికి చెందిన చౌక్కాపు శేఖర్ రావు (29) మండలంలోని గుడివాడ గ్రామం నుంచి మోటార్ సైకిల్‌పై గజపతినగరం వైపు వస్తుండగా...గజపతినగరం నుంచి బొబ్బిలి వైపు వెళ్తున్న కారు స్థానిక ఓలం కంపెనీ వద్ద బలంగా ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలైన శేఖర్ రావును గజపతినగరం ఏరియా ఆసుపత్రికి 108 వాహనంపై తీసుకువచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. తల్లి చౌక్కాపు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్యవైశ్య సంఘం లోగో విడుదల



**విజయనగరం, (రాజధాని వార్తలు):** సేవే లక్ష్యంగా సాటివారికి సహాయం చేయడమే పరమావధిగా 2004 నుంచి నిర్విరామంగా సేవలు అందిస్తున్న శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం కంటోన్మెంట్ శాఖ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని విజయనగరం మాజీ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. ఈరోజు ఉదయం సంఘం సేవా కమిటీ చైర్మన్ సముద్రాల గురు ప్రసాద్ రూపొందించిన సంఘం ప్రత్యేక లోగోను ఆమె ఆవిష్కరించి మాట్లాడుతూ అందరికీ సహాయం చేయడంలో ముందుండే సంఘం సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు డిమ్స్ రాజు, బత్తుల కామేష్, ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జోయా లుక్కాస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని నోవా బ్లడ్ బ్యాంక్ సహకారంతో నెల్లూరు నగరంలో ఒక గొప్ప సామాజిక కార్యక్రమం చోటు చేసుకుంది. ప్రముఖ జ్యువెలరీ సంస్థ జోయా లుక్కాస్ నెల్లూరు బ్రాంచ్‌లి ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జోయా లుక్కాస్ ఫౌండేషన్ తరపున కేవలం వ్యాపారమే కాకుండా, సమాజం పట్ల ఉన్న బాధ్యతను చాటుకుంటూ సిబ్బంది అంతా కలిసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సరేష్. అసిస్టెంట్ మేనేజర్ ఏబిన్. మార్కెటింగ్ ఇంచార్జ్ సృజన్, ఫ్లోర్ ఇంచార్జ్ సుధీష్, తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పారిశుద్ధ్య నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు హెచ్చరించారు. ఇటీవల నూతనంగా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ శనివారం ఉదయం సామర్లకోట పట్నంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ సెంటర్ నుండి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వరకు గల పెద్దాపురం రోడ్డులోను, స్టేషన్ సెంటర్ రింగ్ సెంటర్ నుండి పిఠా పురం రోడ్డు మీదుగా బ్రౌన్ పేట సెంటర్ వరకు జరిగే పారిశుధ్య కార్యక్రమాలను పలు సెంటర్లలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఆయన సూచనలు ఇస్తూ ప్రస్తుతం వర్షాలు ప్రారంభమవుతున్న క్రమంలో రోడ్లపై ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా ఏ రోజుకు ఆ రోజే తొలగించే ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే ఈగలు దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, ప్రారంభంలోనే సంపూర్ణంగా పారిశుధ్య చర్యలు చేపట్టి ప్రజా రోగ్యానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా మేజర్ డ్రైన్‌లలో పూడికలు ఆయన పరిశీలించారు. వర్షాలు పెరగకు ముందే కాలువల్లో అడ్డంకులు లేకుండా పూడికలు తొలగించే చర్యలు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌ను కమిషనర్ ఆదేశించారు.

# జామాయిల్ చెట్లు నరికివేతపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** మండలంలోని పునబాక గ్రామ పొలాలలో జామాయిల్ చెట్లు వేసి సాగు చేస్తున్న జామాయిల్ చెట్లను శుక్రవారం రాత్రి చెంబెదు, పునబాక గ్రామానికి చెందిన కొంతమంది జామాయిల్ చెట్లను నరికేశారని పెళ్లకూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం పునబాక గ్రామానికి చెందిన యాగాని స్వర్ణ ఫిర్యాదు చేసింది. వివరాలు మేరకు గత 12 సంవత్సరాల క్రితం నా పేదరికం గుర్తించిన ప్రభుత్వం డి కే టి పటా మంజూరు చేశారు. సదరు భూమిని చదును చేసుకొని మామిడి చెట్లు వేసి సాగు చేసుకుంటూ ఉన్నాను. గత సంవత్సరం ముందు మామిడి తోటలో ఫలితం సరిగా రాకపోవడంతో మామిడి చెట్లను తొలగించి సదరు భూమిలో జామాయిల్ చెట్లు వేసి సాగు చేస్తున్న జామాయిల్ చెట్లను శుక్రవారం రాత్రి చెంబెదు గ్రామానికి చెందిన జనా భాస్కర్, జాన రాజశేఖర్, అట్ల నారాయణ, అట్ల బాలమ్మ, పునబాక గ్రామానికి చెందిన గుర్తు తెలియని మరో ఇద్దరు కలిసి నా భూమిలో ఉన్న జామాయిల్ చెట్లను నరికేశారు. జామాయిల్ చెట్లు నరికేసిన దుర్మార్గులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాగాని స్వర్ణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

# రెండేళ్లలో మహిళా, శిశు, గిరిజన సంక్షేమ రంగాల్లో అపూర్వ ప్రగతి

**- సంక్షేమం నుంచి సాధికారత వైపు... భద్రత నుంచి సమగ్ర అభివృద్ధి దిశగా ముందడుగు - రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ రంగాలను అత్యున్నత ప్రాధాన్యతా రంగాలుగా గుర్తించి గత రెండు సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సంక్షేమం అనేది కేవలం ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాదని, ప్రతి మహిళకు భద్రత, ప్రతి చిన్నారికి పోషకాహారం, ప్రతి గిరిజన కుటుంబానికి అభివృద్ధి అవకాశాలు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి బలహీన వర్గానికి గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు.

**సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం...**

గత రెండు సంవత్సరాల కాలంలో మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖలు అమలు చేసిన కార్యక్రమాలు లక్షలాది మంది జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చాయని మంత్రి పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు చేరేలా, మహిళలు భయరహితంగా జీవించేలా, పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా, గిరిజనులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. సంక్షేమాన్ని సాధికారతగా, అభివృద్ధిని సామాజిక న్యాయంగా, ప్రభుత్వాన్ని ప్రజల జీవితాల్లో విశ్వసనీయ భాగస్వామిగా నిలబెట్టడమే మా లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు.

**మహిళా, శిశు సంక్షేమ రంగంలో సమగ్ర సంస్కరణలు...**

రాష్ట్రవ్యాప్తంగా 56,746 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమగ్ర పోషణ, ఆరోగ్య సేవలు, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని మంత్రి తెలిపారు. దాదాపు 20 లక్షల మంది లబ్ధిదారులు ఈ సేవలను పొందుతున్నారని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా పోషకాహార సరఫరా కొనసాగించడంతో పాటు అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టామని చెప్పారు. అంగన్‌వాడీ సేవలను గ్రామ స్థాయిలో మరింత సమర్థవంతంగా అందించేందుకు 5,389 మంది అంగన్‌వాడీ టీచర్ల నియామకం, 5,287 మంది ఆయాల నియామకం ద్వారా మొత్తం 11 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా సేవల నాణ్యత పెరగడంతో పాటు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు విస్తరించాయని పేర్కొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ...**

అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పోషకాహార పంపిణీ కేంద్రాలు గానే కాకుండా, చిన్నారుల సమగ్ర అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. సుమారు రూ.100 కోట్ల వ్యయంతో 10,000 అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి సదుపాయాలు, ఆర్.ఓ. ప్లాంట్లు, భవన మరమ్మతులు, పారిశుద్ధ్య సదుపాయాలు, వంట సామగ్రి, పచ్చదనం పెంపు కార్యక్రమాలు అమలు చేసినట్లు వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు దశల వారీగా ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ చేపట్టామని, దీనివల్ల ఇంధన పొదుపు, పరిశుభ్రత, సమర్థవంతమైన వంట ప్రక్రియ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.

**సాంకేతికతతో అంగన్‌వాడీ సేవలకు నూతన రూపం...**

డిజిటల్ పరిపాలనను గ్రామ స్థాయికి తీసుకెళ్లే క్రమంలో రూ.72 కోట్ల వ్యయంతో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలకు ఆధునిక 5+ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పోషకాహార పంపిణీ, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారం, హాజరు నమోదు, ప్రభుత్వ పథకాల అమలు రియల్ టైమ్‌లో పర్యవేక్షించబడుతోందని వివరించారు.

**మహిళల భద్రతకు సమగ్ర రక్షణ వ్యవస్థ...**

మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో వన్ స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేసి మహిళలకు అత్యవసర సహాయం, న్యాయ సలహాలు, వైద్య సేవలు, మానసిక స్థైర్యం కల్పించడంతో పాటు పోలీసు సహకారం ఒకే వేదికపై అందిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లలో వేలాది మంది మహిళలు ఈ సేవల ద్వారా లబ్ధి పొందారని పేర్కొన్నారు.

**బాల్య వివాహాల నిర్మూలనలో విశేష ఫలితాలు...**

బాలికల భవిష్యత్తును రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగా గత రెండు సంవత్సరాల్లో 3,393 బాల్య వివాహాలను అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రతి బాలిక విద్యను పూర్తి చేసి స్వావలంబన సాధించే వరకు ప్రభుత్వ సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు...**

గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మొదటి ప్రసవానికి రూ.5,000, రెండో ప్రసవానికి రూ.6,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే తల్లిపాల ప్రోత్సాహం, పోషకాహార భద్రత, శిశు సంరక్షణ కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

**గిరిజన సంక్షేమంలో చారిత్రాత్మక పురోగతి...**

గిరిజన ప్రాంతాల అభివృద్ధిని ప్రభుత్వం ప్రత్యేక బాధ్యతగా స్వీకరించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 371 ఆశ్రమ పాఠశాలలు, 199 గురుకులాలు, 179 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, 1,950 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలతో సహా మొత్తం 2,715 గిరిజన విద్యాసంస్థల ద్వారా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.

**గిరిజన విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు...**

విద్యార్థులకు మెరుగైన జీవన వాతావరణం కల్పించేందుకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, నోట్‌బుక్స్, బెడ్ షీట్లు, దుప్పట్లు, స్టేషనరీ కొనుగోలు చేసి పంపిణీ చేసినట్లు తెలిపారు. హాస్టళ్లు, పాఠశాలల్లో పరిశుభ్రత, పోషకాహారం, భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు.

**సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ...**

గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా కనిపించే సికిల్ సెల్ అనీమియా వ్యాధి నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ చేపట్టిందని మంత్రి తెలిపారు. లక్షలాది మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు విశాఖపట్నంలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు.

**డోలీ మోతలకు ముగింపు పలకడమే లక్ష్యం...**

గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరచేందుకు భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణం చేపట్టామని మంత్రి తెలిపారు. ఎవరూ వైద్య సేవల కోసం డోలీలపై ప్రయాణించాల్సిన పరిస్థితి రాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు.

**గిరిజన రైతుల ఆర్థిక సాధికారత...**

గిరిజన రైతుల ఆదాయం పెంచేందుకు కాఫీ, మిరియాలు, పసుపు, చింతపండు వంటి విలువ ఆధారిత పంటలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సుమారు 2.26 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు జరుగుతోందని, ట్రైకార్ రుణాలు, మార్కెటింగ్ సదుపాయాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రోత్సాహం ద్వారా గిరిజన రైతులకు మెరుగైన ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.

**గంజాయి నిర్మూలనలో రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి...**

అల్లూరి సీతారామరాజు జిల్లాతో సహా అన్నిగిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగును పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రత్యేక "ఈగల్" బృందాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుండగా, పలు మండలాల్లో గంజాయి సాగు పూర్తిగా నియంత్రణలోకి వచ్చిందని వెల్లడించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ...మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమధానం చెపుతూ ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించబడిందని స్పష్టం చేశారు. ఏ ఒక్క వర్గానికో, కులానికో ప్రత్యేక ప్రయోజనం కల్పించలేదని, షెడ్యూల్డ్ ట్రైబ్స్, షెడ్యూల్డ్ కాస్ట్స్, బీసీలు, ఈడబ్ల్యూఎస్, మహిళలు, దివ్యాంగులు, క్రీడాకారులకు వర్తించే రిజర్వేషన్లను నిబంధనల ప్రకారమే అమలు చేశామని తెలిపారు. మొత్తం 16,500కు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం ద్వారా వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించామని పేర్కొన్నారు. వాలంటీర్ వ్యవస్థపై వస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ, గతంలో వాలంటీర్లను తొలగించినవారే ఇప్పుడు వారి పట్ల ప్రేమ చూపిస్తున్నట్లు మాట్లాడటం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం యువతకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తోందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ గుర్తింపు పత్రాలు కూడా లేని మారుమూల గిరిజన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, పెన్షన్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా శ్రీశైలం, నల్లమల, మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచు తదితర గిరిజనులకు ప్రభుత్వ సేవలను చేరువ చేస్తున్నామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంపై మాట్లాడుతూ, అటవీ అనుమతులు అవసరమయ్యే పరిస్థితుల్లో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు కనెక్టివిటీ మెరుగుపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, యూనిఫార్ములు, స్టీల్ ప్లేట్లు, బెడ్‌షీట్లు, స్మార్ట్‌ఫోన్లు, ఇండక్షన్ స్టవ్‌లు, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. అలాగే సికిల్ సెల్ అనీమియా బాధిత గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య సేవలు, ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధి కోసం కాఫీ, మిరియాలు, పసుపు వంటి వాణిజ్య పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ట్రైకార్ రుణాల పంపిణీ, జీవనోపాధి కార్యక్రమాల ద్వారా గిరిజన కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళలు, పిల్లలు, గిరిజనుల సంక్షేమం మరియు సాధికారత కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా కృషి కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్.ఎమ్. నాయక్, రాష్ట్ర స్త్రీ శిశు, దివ్యాంగ, వృద్ధ, ట్రాన్సుజెండర్ సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎం.వేణుగోపాల రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి, ఏ.పి.గురుకుల పాఠశాలల సెక్రటరీ గౌతమి, గిరిజన సంక్షేమ శాఖ సి.ఇ. వసంత తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో 28% పెరిగిన వైద్య సిబ్బంది హాజరు

**- ఓపీ, ఐపీ సేవల్లో భారీ ఉన్నతి - గత రెండేళ్లలో 37% అధికంగా శస్త్ర చికిత్సలు - 56% పెరిగిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు - ప్రభుత్వాసుపత్రులపట్ల ప్రజల విశ్వాసం బాగా పెరిగిందన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ - ఆరోగ్యశ్రీ కంటే డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద భారీగా పెరిగిన లబ్ధిదారులు, వ్యయం - దుష్ప్రచారంపై జగన్ రెడ్డిని వాస్తవాలతో నిలదీసిన మంత్రి - 'సంజీవని'తో ప్రజల ఆరోగ్య నిర్వహణలో విప్లవాత్మక మార్పులు - కూటమి రెండేళ్ల పాలనపై 8 పేజీల సమగ్ర నివేదిక విడుదల చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రభుత్వాసుపత్రుల వాసి, రాశి ఇతోధికంగా పెరిగి, మొదటి సంవత్సరంలో మొదలైన మార్పు రెండో ఏడాది పటిష్టంగా విస్తరించిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. గత రెండేళ్లుగా ప్రజారోగ్య పరిరక్షణ, సంరక్షణ కోసం కూటమి చేస్తోన్న ప్రభుత్వ ప్రయత్నాలు, ఫలితాలను విజయవాడలో శనివారంనాడు రెండు గంటలపాటు సాగిన పత్రికా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగానే ప్రభుత్వాసుపత్రుల నిర్వహణ, సాధించిన ఫలితాలపై మంత్రి 8 పేజీల వివరణాత్మకంగా నివేదికను విడుదల చేశారు.




**విస్తృత స్థాయిలో సానుకూల ఫలితాలు**

గత రెండేళ్లుగా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్ల ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు 28.13% పెరిగిందని, దీని కారణంగా వైద్య సేవల సంఖ్య, నాణ్యతలో భారీ వృద్ధి నమోదైందని మంత్రి వివరించారు. సిబ్బంది హాజరు 2023-24లో 65.36% మాత్రమే ఉండగా అది 2025-26 నాటికి 83.75%కు పెరిగిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అదే స్థాయిలో మరియు కొన్ని అంశాల్లో దానికి మించి పురోగతి కనబడిందని పేర్కొన్నారు. ఈ రెండేళ్ల కాలంలో శస్త్ర చికిత్సల్లో 37.38% పెరుగుదల నమోదైందని, 2023-24లో మొత్తం 15.13 లక్షల శస్త్ర చికిత్సలు జరగ్గా ఆ సంఖ్య 2025-26 నాటికి 20.79 లక్షలకు పెరిగిందని, వ్యాధి నిర్ధారణ కోసం చేసే వివిధరకాల డయాగ్నస్టిక్ పరీక్షల్లో అధికంగా 56.14% పురోగతి నమోదైందన్నారు. 2023-24లో 7.98 కోట్ల వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరగ్గా ఈ సంఖ్య 2025-26కు 12.47 కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు. సిబ్బంది హాజరు, ఓపీ, ఐ పీ సేవల్లో, శస్త్రచికిత్సలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో గత రెండేళ్లలో వెల్లడైన పెంపుదల కారణంగా ప్రజలకు ప్రభుత్వాసుపత్రులు అందించిన వైద్య సేవల్లో నాణ్యత బాగా పెరిగినట్లు స్పష్టమవుతోందని మంత్రి తెలిపారు.

**మార్పునకు మూలాలు-హాజరే కీలకం**

గత ప్రభుత్వ హయాంలో నియంత్రణ మరియు జవాబుదారీతనం లోపించడంతో సిబ్బంది హాజరు అతి తక్కువగా ఉందని, ఈ అంశంలో మార్పు కోసం కూటమి ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపట్టిందని, దీర్ఘకాలంపాటు విధులకు గైర్హాజరీ అయిన 51 మంది ఉన్నత వైద్యులకు సేవల నుంచి ఉద్వాసన పలకడం, ఇతర క్రమశిక్షణ చర్యలు చేపట్టడం, సక్రమంగా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించడంవంటి చర్యలద్వారా సిబ్బంది హాజరులో భారీ మార్పు వచ్చిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. తన పర్యటనలు, సమావేశాల సందర్భంగా ప్రభుత్వాసుపత్రుల్లో సేవలు పొందే వారి సంఖ్య దినదినాభివృద్ధి చెందుతోందని పలువురు తరచుగా తనకు తెలిపారని, దీనిని నిర్ధారించుకోవడానికి వివిధ ఆన్లైన్ వేదికలపై నిరంతరం నమోదయ్యే హాజరు వివరాలను పరిశీలించగా సిబ్బంది హాజరు బాగా మెరుగుపడినట్లు స్పష్టమైందని మంత్రి అన్నారు. ప్రభుత్వాసుపత్రులకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, పలుచోట్ల భారీ 'క్యూల పట్ల వచ్చిన సమాచారం మేరకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో గత రెండేళ్లలో అదనంగా 168 ఓపీ కౌంటర్లను ఏర్పాటుచేసినట్లు మంత్రి తెలిపారు. ఆసుపత్రుల కేటగిరిలు, ప్రాంతాలకు అతీతంగా...ఈ మార్పు స్పష్టమైందని మంత్రి సోదాహరణంగా వివరించారు. ప్రాథమిక ఆసుపత్రులకు సంబంధించి విజయనగరం జిల్లాలోని మధురవాడ-పీహెచ్సీలో ఓపీ సేవలు 31% మేరకు కర్నూలు జిల్లాలోని కొల్లి పీహెచ్సీలో 23% మేరకు పెరిగాయని మంత్రి వెల్లడించారు. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఓపీ సేవలు 20% మేరకు, ఐపీ సేవలు 16% మేరకు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు 43% మేరకు పెరిగాయని, పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రిలో ఓపీ సేవలు 33%, శస్త్రచికిత్సలు 18%, రోగ నిర్ధారణ పరీక్షలు 67% మేరకు పెరిగినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ బోధనాసుపత్రులకు సంబంధించి తిరుపతి బోధనాసుపత్రిలో ఓపీ సేవలు 39%, విశాఖపట్నం కేజీహెచ్లో శస్త్రచికిత్సలు 38%, కర్నూలు బోధనాసుపత్రిలో శస్త్ర చికిత్సలు 53% పెరిగినట్లు మంత్రి తెలిపారు.

**జగన్ రెడ్డి అబద్ధాలను ఎండగట్టిన మంత్రి**

కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు నిర్వీర్యమైనట్లు మాజీ సీఎం జగన్ రెడ్డి తరచుగా చేసే ఆరోపణలపై మంత్రి సత్యకుమార్ యాద తీవ్రంగా ధ్వజమెత్తారు. పలు అంశాలకు సంబంధించి వాస్తవాల ఆధారంగా జగన్ రెడ్డిని మంత్రి నిలదీశారు. గత రెండేళ్ల కూటమి పాలనలో ఈ పథకం కింద లబ్దిదారుల సంఖ్య 2 లక్షలకు పెరగ్గా, పథకం నిర్వీర్యమైందని ఎలా అంటారని మంత్రి ప్రశ్నించారు. జగన్ పాలనలో సగటున ప్రతి ఏడాది 8 లక్షల మంది మాత్రమే లబ్ధిపొందగా కూటమి పాలనలో సంవత్సరానికి లబ్దిదారుల సంఖ్య 14 లక్షలకు పెరిగి 70% వృద్ధి నమోదైందని మంత్రి స్పష్టంచేశారు. జగన్ పాలనలో సగటున ప్రతి ఏడాది రూ.2,315 కోట్లు మాత్రమే ఖర్చు నమోదు కాగా కూటమి పాలనలో సంవత్సరానికి రూ. 3,805 కోట్లు వ్యయం నమోదైందని మంత్రి వెల్లడించారు. ఈ వాస్తవాలతో భయపడిన జగన్ రెడ్డి తన దుష్ప్రచారంతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి వారిని దూరంగా ఉంచాలని జగన్ రెడ్డి కుట్రపన్నారని మంత్రి ఆరోపించారు. జగన్ హయాంలో 108, 104 సేవలు నిరర్థకం కాగా, కూటమి ప్రభుత్వం వాటిని ఎంతో ప్రజోపయోగంగా తీర్చిదిద్దినట్లు మంత్రి తెలిపారు. జగన్ హయాంలో 108 సేవల కోసం ఫోన్ చేసిన వారికి పట్టణ ప్రాంతాల్లో 27.03 నిమిషాల్లో వాహనం చేరుకోగా గత రెండేళ్ల కూటమి పాలనలో 17.34 నిమిషాల్లో 108 వాహనం చేరుతోందని, వాహనం చేరే సమయంలో పట్టణ ప్రాంతాల్లో గతంలో కంటే 9 నిమిషాలకు ముందుగా, గిరిజన ప్రాంతాల్లో 10 నిమిషాలు ముందుగా వాహనాలు ఘటనా స్థలాలకు చేరుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం 'గోల్డెన్ అవర్ నిబంధన ప్రవేశపెట్టడంతో 95% కేసుల్లో 108 వాహనాలు రోగులను ఫోన్ చేసినప్పటి నుంచి గంటలోగానే వాహనాలు వివిధ ఆసుపత్రులకు చేరుకున్నాయన్నారు. గతంలో 34% కేసుల్లో మాత్ర మే వాహనాలు ఘటనా స్థలాలకు చేరుకున్నట్లు మంత్రి వివరించారు.

**రాజకీయ జోక్యం, అవినీతి మాయం**

జగన్ హయాంలో ఉద్యోగ నియామకాలు, పోస్టింగులు, బదిలీల్లో భారీ స్థాయిలో రాజకీయ జోక్యం, అవినీతి జరిగిందని కూటమి ప్రభుత్వం వీటికి అడ్డుకట వేసిందని మంత్రి స్పష్టం చేశారు. గత రెండేళ్లలో జరిగిన 12 వేల నియామకాలు, 25 వేలకు పైగా బదిలీలు, వందలాది పదోన్నతులు మరియు పోస్టింగులకు సంబంధించి ప్రసార మాధ్యమాల్లో ఒక్క వ్యతిరేక వార్త కూడా రాలేదని, కూటమి అవలంబించిన స్వచ్ఛమైన విధానాలకు ఇది నిదర్శనమని మంత్రి అన్నారు. ఈ విషయాల్లో పలువురు ప్రముఖులు సిఫారసులు చేసినప్పటికీ నియమ నిబంధనలకు విరుద్ధంగా తాను వ్యవహరించలేదని, తద్వారా నిరసనలను, వ్యతిరేకతను ఎదుర్కోవల్సి వచ్చిందని, అయినా వైద్య సేవలకు ఉల్లంఘన జరిగే విధంగా నడుచుకోవద్దని ముఖ్యమంత్రి చేసిన సూచన మేరకు కట్టుబడి వ్యవహరిస్తున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**ప్రజల్లో పెరిగిన సానుకూలత**

గత రెండేళ్లుగా ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల ప్రమాణాలను, ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్ల ప్రజల్లో ప్రభుత్వాసపత్రులపట్ల ఆదరణ గణనీయంగా పెరిగిందన్నారు. సానుకూలతను ఈ సంవత్సరం చివరి నాటికి 85%కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అన్నారు.

**సంజీవని - ఆరోగ్యాంధ్ర దిశగా ...**

దార్శనికులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రజారోగ్య నిర్వహణ తీరుతెన్నులను సమగ్రంగా మార్చే దిశగా దిశానిర్దేశం చేశారని, ఈ మేరకు తమ మంత్రిత్వ శాఖ ప్రయత్నాలను చేపట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వ్యాధులు వచ్చినప్పుడు చికిత్స చేసేటటువంటి సంప్రదాయానికి భిన్నంగా వ్యాధులను ముందుగానే పసిగట్టి నిరోధించేందుకు తాము కృషి చేస్తున్నామని, దీనివల్ల వ్యాధుల భారం పెరగకుండా తొలి దశలోనే నియంత్రించేందుకు వీలుంటుందని చెప్పారు. వివిధ ఆసుపత్రులు, పలు పథకాల కింద విస్తృత స్థాయిలో పౌరుల ఆరోగ్య స్థితి, రోగ నిర్ధారణ పరీక్షల ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒకరి ఆరోగ్య వివరాలను డిజిటల్ గా క్రోడీకరించి వ్యక్తి స్థాయిలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామన్నారు. తద్వారా ఎవరైనా, ఎక్కడ్నుంచైనా వైద్య సేవలు పొందే దిశగా పటిష్టమైన డిజిటల్ వేదికలను రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ లక్ష్యంతోనే రూపొందించిన సంజీవని పథకాన్ని ఈ సంవత్సరం ఆగస్టులో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**మున్ముందుకు ...**

గత రెండు సంవత్సరాల అనుభవంతో కూటమి ప్రభుత్వం ముందుస్తు లక్ష్యాలను నిర్ధారించుకున్నట్లు మంత్రి వివరించారు. ఇందులో భాగంగా ఉన్నత స్థాయిలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ల పాలన మరియు నిర్వహణ సామర్థ్యాన్ని పెంచేందుకు, వైద్య విద్య ప్రమాణాలు పెంచి, రాష్ట్రంలోని వైద్య కళాశాలలను దేశస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించేందుకు కృసి చేస్తున్నామన్నారు. పెరిగిపోతున్న అరుదైన వ్యాధుల నివారణకోసం డిజిటల్ ఆరోగ్య సేవలు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వైద్య సేవల్లో అంతరాన్ని తగ్గించేందుకు, వైద్యం కోసం సామాన్య మానవులు తమ జేబు నుంచి పెట్టే ఖర్చు తగ్గించేందుకు మరియు నూతన జనాభా నిర్వహణ విధానం అమలు మరియు ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి వెల్లడించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజల ఆశలు మరియు ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రభుత్వాసుపత్రుల సేవల వాసి, రాశిని పెంచేందుకు వైద్యులు, ఇతర సిబ్బంది చేసిన కృషికి ధన్యవాదాలు మరియు అభినందనలు తెలుపుతూ, చిరునవ్వుతో, ప్రేమపూర్వకంగా రోగులపట్ల వ్యవహరించాలని వారిని మంత్రి కోరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదినోత్సవం (17 జూన్) సందర్భంగా ప్రత్యేక కథనం...అందరివాడు వాసంశెట్టి

**అమరావతి, (రాజధాని వార్తలు):** కోనసీమ రాజకీయ క్షేత్రంలో ఎందరో నాయకుల ప్రస్థానం ఒక ఎత్తు.. వాసంశెట్టి సుభాష్ రాష్ట్రకార్మికశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సాగుతున్న ప్రస్థానం మరో ఎత్తు. ఎదిగిన కొద్ది ఒదిగుండాలి అనేది సుభాష్‌లో కొట్టొచ్చినట్టు కనిపించే సుగుణం. మాటల్లో స్పష్టత, పనిలో నిబద్ధత, విలువల్లో ఖచ్చితత్వం, మనుషుల పట్ల ఆత్మీయతత్వం, ఈ సుగుణాలను గుదిగుచ్చితే వాసంశెట్టి సుభాష్. మానవతా విలువలున్న వాడు, అందరివాడు సుభాష్. తెలుగు దేశంలాంటి పెద్దపార్టీలో అందరినీ ఒకే త్రాటిపైకి తెచ్చి టీడీపీలో సరికొత్త వేగాన్ని నింపిన సమన్వయ యోధుడు ఆయన.క్షేత్రస్థాయి నుంచి శిఖరాగ్రం వరకు పార్టీని నడిపిస్తున్న ఆయన నాయకత్వ శైలికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, కార్యనిర్వహక అధ్యక్షుడు నారా లోకేష్‌లను సైతం మంత్రముగ్ధులను చేసింది. అనేక సందర్భాల్లో వారి నుంచి లభించిన ప్రశంసలే వాసంశెట్టి సుభాష్‌కు శ్రీరామరక్షగా నిలిచాయి. విమర్శల తుఫానులను ఎదురొడ్డి నిలిచిన ధీరుడు...శ్రమనే నమ్ముకుని, అట్టడుగు స్థాయి నుండి శిఖరాగ్రానికినఎదిగిన పోరాట యోధుడు.. !. 'కృషితో



నాస్తి దుర్భిక్షం' అనే మాటకునిలువెత్తు రూపం...పదవులు చూసి రాలేదు...కష్టాన్నే నమ్ముకుని పైకొచ్చారు..!. విమర్శలకు బెదరని నైజం...అడ్డంకులను దాటే ధైర్యం..! ప్రజా సేవలోనే ప్రయాణం సాగిస్తున్నారు వాసంశెట్టి సుభాష్. కేవలం అధికార పీఠానికే పరిమితం కాకుండా నిరంతరం జనం మధ్య నడుస్తూ, జనంతోనే శ్వాసిస్తూ అసాధారణ ప్రజాదరణను సొంతం చేసుకున్నారా యన. ప్రస్తుతం రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్ర సమగ్ర పునర్నిర్మాణంలో వాసంశెట్టి సుభాష్ భాగస్వాములవుతున్నారు.

అంతేకాదు తన సామాజిక వర్గమైన శెట్టిబలిజలకు పెద్దన్నగా ఉంటూ వారితో మమేకమై వారితో నడుస్తూ తమ సోదరుల కన్నీళ్ళను తుడిచే సుభాష్ వారి ఉజ్వల భవిష్యత్తుకు ఒక నమ్మకమైన భరోసాగా, ధీశాలిగా నిలుస్తున్నారు.

అప్పగించిన బాధ్యతలను నైపుణ్యంగా చేసుకుని పోవడం ఆయన నైజం.క్షేత్రస్థాయి కార్యకర్తలను సైతం గౌరవిస్తూ వారందరిని గ్రూపు రాజకీయాలకు దూరం ఉంచటంలో ఆయన దిట్ట. పరి స్థితులు ఎలాంటివైన ఎలాంటి వైన తన అభిప్రాయాన్ని కుండబ ద్దలు కొట్టినట్టు చెప్పే స్వభావం ఆయనది.కార్యకర్తకు దగ్గరగానే కాదు అండగా నిలవడం సుభాష్ స్టయిల్. ఒక వైపు మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వాసంశెట్టి నేర్పరి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో సాన్నిహిత్యంగా ఉంటూ రామచంద్రపురం నియోజక వర్గానికి అధిక నిధులు మంజూరు చేయించడంలో ఆయన కృషి అమోఘం.

రామచంద్రపురం ప్రాంత అభివృద్ధిలో, రాష్ట్ర ప్రగతిలో సుభాష్ కృషి ప్రశంసనీయం. విమర్శలకు నెరవకుండా పొగడ్త లకు పొంగకుండా ఉండటం శైలి. కోనసీమ జిల్లాలో టిడీపీలో సమన్వయం పాటించడం ఆయన గొప్ప లక్షణం. జన నాయ కుడికి కోనసీమ ప్రజలు, సుభాష్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు శెట్టి బలిజ సమాజం ముక్త కంఠంతో జన్మదిన జేజేలు పలుకుతున్నది ఆయన మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని వారంతా ఆకాంక్షిస్తు న్నారు. ఈనెల 17న జన్మదినోత్సవం జరుపుకుంటున్న వాసంశెట్టి సుభాష్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సచివాలయ కార్యదర్శులు ముందస్తు అనుమతి లేకుండా సెలవులు పెడితే కఠిన చర్యలు


**- నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ డా. కె.వెంకటేశ్వర రావు**

**- వీవర్స్ కాలనీ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కమిషనర్**



**మంగళగిరి, (రాజధాని వార్తలు):** సచివాలయ కార్యదర్శులు ముం దస్తు అనుమతి లేకుండా సెలవులు పెడితే కఠిన చర్యలు తీసుకుం టామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. కె.వెంకటేశ్వర రావు సోమవారం ఆకస్మికంగా మంగళగిరి పట్టణంలోని వీవర్స్ కాలనీ 5వ సచివాలయాన్ని సందర్శించి కార్యాలయ నిర్వహణ, సిబ్బంది హాజరు, ప్రజా సేవల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శులు సిబ్బందితో సమావేశమైన ఆయన, విధి నిర్వహణలో క్రమశిక్షణను పాటించాలని సూచించారు. ముఖ్యంగా, ఏ కార్య దర్శి అయినా ముందస్తు అనుమతి లేదా సెలవు మంజూరు ఉత్తర్వులు లేకుండా సెలవు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని పేర్కొన్న ఆయన, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం సహించబోమని హెచ్చరించారు. సెలవు అవసరమైతే సంబంధిత అధికారుల అనుమతి పొంది, నిబంధనల ప్రకారం సెలవు మంజూరు చేయించుకోవాలని సూచించారు. సచివాలయ పరిధిలో అమల వుతున్న వివిధ సేవలపై సమీక్ష నిర్వహించిన నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వెంకటేశ్వర రావు, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే దిశగా మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందికి సూచించారు.

# ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" నిర్వహణ



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడి లోని APCRDA ప్రధాన కార్యాలయంలో సోమవారం "గ్రీవెన్స్ డే" నిర్వహించారు. రాజధాని రైతులు, గ్రామస్తులు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం అర్జీలను అడిషనల్ కమిషనర్లు ఏ.భార్గవతేజ ఐఏఎస్, కొల్లాబత్తుల కార్తీక్ ఐఏఎస్, అభిషేక్ కుమార్ ఐఏఎస్ లకు అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామని వారు తెలియజేశారు. అలాగే కొన్ని సమస్యల పరిష్కారం ప్రభుత్వ నిర్ణయానుసారం ఉంటుందన్నారు. రైతులు, స్థానికుల సౌకర్యార్థం సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయంలో సిటిజన్ గ్రీవెన్స్ సెంటర్ (సీజీసీ) వద్ద ప్రతి రోజూ పనివేళలలో సిఆర్‌డిఏ సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని..ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చన్నారు. అలాగే ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" జరుగుతుం దన్నారు. నేడు నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 81 ఫిర్యాదులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్ డేలో ఇంజినీర్-ఇన్- చీఫ్ ఆర్.గోపాల కృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ & APCRDA గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ, సోషల్ డెవలప్మెంట్ గ్రూప్ డైరెక్టర్ వి.రాములు, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి. పాండురంగ రామకృష్ణన్, అడిషనల్ డైరెక్టర్ (లీగల్) ఎం.వెంకటే శ్వరరావు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ డైరెక్టర్ వి.సునీత, హెచ్‌ఆర్ విభాగ డైరెక్టర్ బి.మల్లిఖార్జున రెడ్డి, ADCL చీఫ్ ఇంజినీర్లు (ట్రంక్ ఇన్‌ఫ్రా) నరసింహమూర్తి, (ఎల్‌పిఎస్ ఇన్‌ఫ్రా) ధనుంజయ,ఇరాజ=ణూ చీఫ్ ఇంజినీర్ జి. వెంకటేశ్వరరావు, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జుబిన్ రాయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏ.జి. చిన్నికృష్ణ, ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, బి. సాయి శ్రీనివాస నాయక్, జి.వెంకటేష్, కె.సుధారాణి, జి.భద్రు, జి. సూర్యనారా యణ రెడ్డి, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan